2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 1

Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళంలో అన్ని జిల్లాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 178 విశాఖపట్నం, 26 ఏప్రిల్ 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 2



## కందిపూడి లో రీ సర్వే పై అవగాహన



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని కందిపూడి గ్రామంలో తహసీల్దార్ ఎం. లక్ష్మి ఆధ్వర్యంలో రీ సర్వే పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామం లో రీ సర్వే ఫేస్ 2 లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ సభ లో తహసీల్దార్ ఎం. లక్ష్మి మాట్లాడుతూ రీ సర్వే ద్వారా గ్రామం లో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికే ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ అవకాశాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూచించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బుచ్చయ్యపేట లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** బుచ్చయ్యపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేత్కర్ చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధన కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తోందని తెలిపారు. పంచాయతీల సిబ్బంది, పాలకవర్గం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేశారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరింత స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి విజయలక్ష్మి, వెలుగు ఏపీఎం టి. రాజబాబు పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మే 7 నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరుక్కళ్యాణోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్క ళ్యాణోత్సవ వేడుకలు మే 7వ తేదీ నుండి 13 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.వి. రమా భాయి చెప్పారు. ఏడవ తేదీ ఉదయం 4గంటలకు పంచామృతాభిషేకం, స్నపనం, తిరుమంజనసేవ,నూతనవస్త్రాలంకరణ, సాయంత్రం 6.30గంటలకు ఉత్సవ సంకల్పం ఉంటుంది.8వ తేదీ ఉదయం 6 గంటల నుండి ఆరాధన,నివేదన 10 గంటలకు ధ్వజా రోహణం, 12 గంటలకు రాజభోగం, నివేదన జరుగుతుంది. రాత్రి 7.30 గంటలకు శ్రీ స్వామివారి తిరుక్కళ్యాణ మహో త్సవాన్ని వేడుకగా నిర్వహిస్తారు. 9వ తేదీ ఉదయం 6గంటలకు హోమాలు మధ్యాహ్నం



12 గంటలకు రాజాభోగం, మహా నివేదన ఉంటుంది. 10వ తేదీ ఉదయం నుండి ప్రధాన హోమాలు సాయంత్రం 6:30 గంటలకు వైదిక సదస్యం, వేదపఠనం శ్రీవారి ఆశీర్వచనం ఉంటుంది. 11వ తేదీ ఉదయం నుండి హోమాలు ఉంటాయి. 12వ తేదీ వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30గంటలకు శేషహోమం, పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రతీర్థం, సాయంత్రం 6:30 గంటలకు ధ్వజా అవరోహణం, సహస్ర దీపాలంకరణ రాత్రి 8 గంటలకు నక్షత్ర హారతి, సప్త హారతి ఉంటుంది. 13వ తేదీ సాయంత్రం 6నుండి 9 వరకు శ్రీవారి పుష్పాంజలి ఉత్సవం, ఊంజలి సేవ, పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని తరించాలని ఈఓ రమాభాయి కోరారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో 1116రూపాయలు చెల్లించి దేవస్థానంలో తగు రశీదు పొందాలని కోరారు.

# మలేరియాను అంతం చేద్దాం

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మలేరియా కు కారణమైన దోమల వృద్ధిని అరికట్టుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మలేరియాను అందరం కలసి అంతం చేద్దామని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ మరియు జిల్లా మలేరియా సిబ్బంది, జోనల్ మలేరియా సిబ్బంది సంయుక్తంగా మలేరియా నిర్మూలనకై ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి ర్యాలీని నిర్వహించారు.




ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ వారానికి ఒక్కసారి ఫ్రైడే ఫ్రైడే ప్రజలు పాటించాలని, దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పొడిగా ఉంచుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నుండి రక్షణ కొరకు దోమతెరలు వాడాలని తెలిపారు. అనంతరం జిల్లా జోనల్ మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ కెవిఎస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ దోమలు, దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు. మంచినీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, నీటి తొట్టెల పై మూతలు పెట్టాలని సూచించారు. జీవీఎంసీ నాలుగవ జోన్ సహాయ వైద్యాధికారి కృష్ణంరాజు మాట్లాడుతూ మలేరియా వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. తదుపరి జీవీఎంసీ బయాలజిస్ట్ డి సాంబమూర్తి మాట్లాడుతూ దోమలను నిర్మూలించే పద్ధతులను దోమకాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా డెంగ్యూ మరియు చికెన్ గున్యా వ్యాధులపై అవగాహన ప్రజలకు ఈ ర్యాలీ ద్వారా కల్పించామని తెలిపారు.

ఈ ర్యాలీ కార్యక్రమంలో జీవీఎంసీ మరియు డిస్టిక్ మలేరియా సిబ్బంది, జోనల్ మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతపాక హెల్త్ క్లినిక్ వైద్యులు, సిబ్బంది ఎక్కడ...??!

### పట్టపగలు ఆరోగ్య కేంద్రానికి తాళాలు..!!




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని చింతపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రం (హెల్త్ క్లినిక్) లో వైద్యులు సమయానికి అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు వైద్యం కొరకు వచ్చిన ప్రజలు తిరిగి వెళ్లిపోవడం జరుగుతుందని శుక్రవారం ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి ఉండడం గ్రామానికి చెందిన ఒక బాబుకి చెయ్యి తెగిపోయి తీవ్ర రక్తస్రావం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో హెల్త్ క్లినిక్ కు తీసుకురాగా ఆరోగ్య కేంద్రం తలుపులు వేసి ఉండడంతో సమీపంలోని గ్రామ సచివాలయ ఏఎన్ఎం ఉన్నప్పటికీ సరైన వైద్య పరికరాలు ఆమె వద్ద లేకపోవడంతో వైద్యం కొరకు బాబుని ప్రైవేట్ క్లినిక్ కు తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆరోపించారు. సామాన్య ప్రజల అత్యవసర సేవ కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ కి ఈ విధంగా పని దినాలలో కూడా తలుపులు వేసి ఉంటే ప్రజలకు వైద్యం ఎలా దక్కుతుందని దీనిపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు డిమాండ్ చేశారు.

## జీడిగుమ్మల పి హెచ్ వద్ద మలేరియా దినోత్సవం




**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లో చీడిగుమ్మల పీ హెచ్ సీ వద్ద వైద్య అధికారులు ధనుంజయ్ మధు సూదన్ ఆద్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ విద్యా భవిష్యత్ : ఆంధ్రవిశ్వ కళాపరిషత్
## (ఏప్రిల్ 26 శతాబ్ది వేడుకల ప్రారంభం సందర్భంగా)

విశ్వవిద్యాలయాలు అనేవి సమాజ అభివృద్ధిలో అత్యంత కీలకమైన కేంద్రాలు. ఇవి కేవలం విద్యను అందించేవి మాత్రమే కాకుండా, దేశ భవితవ్యాన్ని తీర్చిదిద్దే శక్తిని కలిగి ఉంటాయి. విశ్వవిద్యాలయాల ద్వారా విద్యార్థులు తమ అభిరుచులు, నైపుణ్యాలు, పరిజ్ఞానం పెంపొందించుకుంటారు. శాస్త్రీయ పరిశోధనలకు ఇవి వేదికలుగా పనిచేస్తూ, దేశ సాంకేతిక మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయి. ఉన్నత విద్య పొందిన యువత దేశానికి నాయకత్వం వహించగల సామర్థ్యాన్ని పొందుతారు. అలాగే, విశ్వవిద్యాలయాలు సాంస్కృతిక, మానవీయ విలువలను పరిరక్షిస్తూ సమాజంలో నైతికతను పెంపొందిస్తాయి. అంతర్జాతీయంగా కూడా దేశ ప్రతిష్ఠను పెంచడంలో ఇవి సహాయపడతాయి.అంతే కాకుండా ఇవి ఒక ప్రాంత విద్యా అవసరాలకు మాత్రమే కాకుండా ఆ ప్రాంత రాజకీయ,ఆర్థిక, సామాజిక చైతన్యానికి, ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు, ఉనికికి ఆలంబనగా నిలుస్తాయి. విశ్వవిద్యాలయాల స్థాపన మరియు అభివృద్ధి ప్రతి దేశానికి అత్యంత అవసరం. ఇలా ఆంధ్ర ప్రాంత ప్రజల బలమైన విద్యా స్వప్నాలను ఆవిష్కరించడానికి ఏర్పడిన లిఆంధ్రా విశ్వవిద్యాలయంలి శత వసంతాలు జరుపుకుంటున్న వేళ,దాని పుట్టుక,గమనం,గమ్యం గురించి పునరావలోకనం చేసుకోవటం సముచితం.

1910 సమయానికి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగమైన ఆంధ్ర ప్రాంత, ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా అవమానకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న పరిస్థితి. విద్యార్థులు, అధ్యాపకులుది కూడా భిన్నమైన వాతావరణమేమి కాదు.ఇలాంటి పరిస్థితుల్లో మే,1912లొ నిడదవోలు లొ జరిగిన 21వ క్రిష్ణా, గుంటూరు జిల్లాల సమావేశంలో మచిలీపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది వల్లూరి సూర్యనారాయణ, ఆంధ్రులకు ప్రత్యేక ప్రావిన్స్ ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. ఈ సమావేశం తర్వాత గుంటూరుకి చెందిన యువకులు ఉన్నవ లక్ష్మీ నారాయణ,చల్లా శేషగిరిరావు, జొన్నవిత్తుల గురునాథం,మరియు కొండా వెంకటప్పయ్య లు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవసరాన్ని గుర్తించి ఒక ప్రజాఉద్యమాన్ని నిర్మించాలని తీర్మానించి ఆంధ్ర మహాసభ ను ఏర్పాటు చేసి దాని మొదటి సమావేశాన్ని 1913లొబాపట్లలో ఏర్పాటు చేశారు. సరిగ్గా ఈ సమయంలోనే క్రిష్ణా పత్రికలొ ముట్నూరి క్రిష్ణారావు గారు ఆంధ్రప్రాంతంలొ విద్యా వెనుకబాటుతనాన్ని అధిగమించటానికి ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయ అవసరతను ప్రస్తావించారు. తెలుగు భాషకు గుర్తింపు, గౌరవం,ఆంధ్ర ప్రాంత ప్రజల ఉన్నతవిద్య అవసరాలతొ పాటు ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ఈ విశ్వవిద్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. న్యాయపతి సుబ్బారావు గారి ఆధ్యక్షతన ఆంధ్ర మహాసభ రెండవ సమావేశం (1914,బెజవాడ)లొ, ఆంధ్రప్రాంత ప్రజలకు పూర్తిస్థాయి విశ్వవిద్యాలయం కావాలని మొదటిసారిగా తీర్మానించారు.

ఇలా మొదలైన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఏర్పాటు ప్రయత్నం అనేక సంఘటనల తర్వాత 1917 ఫిబ్రవరి 7న, ఫిబ్రవరి 8,1920 న శ్రీ బి.వెంకటపతి రాజు,మద్రాసు శాసనమండలిలొ యూనివర్సిటీ ఏర్పాటు కోసం తీర్మానాలను ప్రవేశపెట్టి సుదీర్ఘ చర్చల అనంతరం వివిధ కారణాల వల్ల వాటిని ఉపసంహరించుకోవటం జరిగింది. నూతనంగా ఏర్పాటయిన మద్రాస్ శాసనమండలిలొ (మార్చి 12,1921) సూర్యనారాయణ పంతులు, రావు బహదూర్ ఏ.ఎస్. క్రిష్ణారావు పంతులు, మరియు దివాన్ బహదూర్ డి.శేషగిరి రావు పంతులు, ఆంధ్ర యూనివర్సిటి ఏర్పాటు గురించి మళ్ళీ ప్రస్తావించటం జరిగింది.చాలా తీవ్ర చర్చల అనంతరం అప్పటి విద్యశాఖ మంత్రి సర్ ఏ.పి.పాత్రొ యూనివర్సిటీ కోసం "ది ఆంధ్ర యూనివర్సిటీ కమిటీ" ని ఏర్పాటు చేస్తామనే హామీతొ ఈ తీర్మానాన్ని కూడా ఉపసంహరించుకోవటం జరిగింది. హామీ ఇచ్చినట్లుగానే ప్రభుత్వం, యూనివర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించటానికి దివాన్ బహదూర్ ఎల్.ఏ.గోవింద రాఘవ అయ్యర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ మార్చి 1922 లొ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అప్పటి యూనివర్సిటీల పనిభారం, శాడ్లర్ కమీషన్ నివేదిక, ఆంధ్ర నాయకుల నిరంతర పోరాటం, ఆర్థిక విషయాలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం 1924 చివరికల్లా యూనివర్సిటీ ఏర్పాటు కు మార్గం సుగమం చేసింది.చివరకు ఆగస్టు ,1925 లొ అప్పటి విద్యాశాఖ మంత్రి సర్.ఏ.పి.పాత్రొ ఆంధ్ర యూనివర్సిటీ ఏర్పాటు బిల్లును మద్రాస్ శాసనమండలిలొ ప్రవేశపెట్టారు. బిల్లు పై చర్చల సందర్భంగా సభ్యుల మధ్య వ్యక్తమైన భిన్నాభిప్రాయాల కారణంగా బిల్లును సర్. ఏ.పి. పాత్రొ ఛైర్మెన్ గా 32 మంది సభ్యులు గల సెలెక్ట్ కమిటీ పంపటం, ఆ కమిటీ తన నివేదికను 28 అక్టోబర్ 1925 న మండలికి సమర్పించటం జరిగింది. ఎట్టకేలకు ఆంధ్ర యూనివర్సిటి బిల్లు నవంబర్ 6, 1925 న చట్టం గా మారింది. డిసెంబర్ 15,1925 న గవర్నర్, జనవరి 1,1926 న గవర్నర్ జనరల్ ఆమోదానంతరం జనవరి 20, 1926 న అధికారిక గెజిట్ లొ ప్రచురితమై దేశంలో 13 వ విశ్వవిద్యాలయంగా ఆంధ్ర యూనివర్సిటీ ఆవిర్భవించింది.

మేధస్సు, నిబద్ధత, అవిరళకృషి , నైతికత,సామాజిక బాధ్యత,దీర్ఘ దృష్టి ,తాత్విక చింతన,పరిశోధన, మొదలైన వాటివల్ల విశ్వవిద్యాలయాలు మానవాళికి, సమస్త జంతు జాతులకు తమ సేవలను నిరంతరాయంగా అందిస్తూ ఉంటాయి. అలాంటి ఒక విశ్వవిద్యాలయాన్ని ఆంధ్ర ప్రాంత ప్రజలు పోరాడి సాధించుకోవటం ఒక ఎత్తయితే, దాని రథసారధి ఎంపిక ఇంకోఎత్తు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎంపిక అప్పటి గవర్నర్ మరియు ఛాన్సలర్ అయిన విస్కౌంట్ గోషెన్ హాక్ హోర్స్ట్ కి సందిగ్ధ పరిస్థితిని కల్పించింది. సర్ జె.జె.థాంప్సన్,ట్రినిటీ కాలేజ్ కేంబ్రిడ్జ్, సర్ అశుతోష్ ముఖర్జీ, కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లు, బలంగా సిఫార్సు చేసిన అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతులు ఉన్న ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన అసాధారణ శాస్త్రవేత్త డా.డి యన్.మాలిక్ ఒకవైపు, అప్పటికే దేశంలో ప్రముఖ విద్యావేత్తగా గుర్తింపు పొందిన కట్టమంచి రామలింగారెడ్డి గారు మరోవైపు. 1926 ఏప్రియల్, కలకత్తాలొ జరిగిన ముస్లిం హిందూ సంఘర్షణల ప్రభావం, డా.మాలిక్ ఆంధ్ర ప్రాంతానికి అపరిచితుడు అవటం వల్లకాని, కట్టమంచి రామలింగారెడ్డి గారు ఆంధ్ర విశ్వవిద్యాలయ మొదటి వైస్ ఛాన్సలర్ గాను,సి.డి.సుబ్రమణ్య చెట్టి మొదటి రిజిస్ట్రార్ గా నియమించబడ్డారు.

కట్టమంచి రామలింగారెడ్డి గారు అప్పటికి దేశంలో ఉన్న అతిగొప్ప విద్యవేత్తలలో ఒకరు. ఇండియా, ఇంగ్లండ్ లలొ విద్యాభ్యాసం చేసి,యూరప్,అమెరికా, కెనడా, జపాన్, ఫిలిప్పైన్స్, హాంకాంగ్, మరియు మలయ ల లోని వివిధ విద్యావ్యవస్థ,పారిశ్రామిక సంస్థలను అధ్యయనం చేశారు.అఖిల భారత విద్యా సలహా మండలిలొ సభ్యుడుగా అనేక సంవత్సరాలు పనిచేసి, బరోడ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గాను, తర్వాత మహారాజా'స్ కాలేజ్, మైసూర్ ప్రిన్సిపాల్ గాను తర్వాత



మైసూర్ స్టేట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గా పనిచేస్తూ పదవికి రాజీనామా చేసి, 41 ఏళ్ళ వయసులొ రాజకీయాలలో ప్రవేశించి మద్రాస్ శాసనమండలి సభ్యుడయ్యాడు. అప్పటి మద్రాస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టటం ద్వారా భారత రాజకీయాలలో శాసనసభ, శాసనమండలి లలొ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన మొదటి వ్యక్తిగా చరిత్రలొ నిలిచి పోయారు. ఆంధ్ర యూనివర్సిటీ బిల్లు మద్రాస్ శాసనమండలిలొ ఆమోదం పొందే సమయానికి ఆయన శాసనమండలి లొ ఉప ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. ఇష్టపూర్వకంగా ఖచ్చితమైన రాజకీయ భవిష్యత్తును (Willingly gave up a promising political career) త్యాగం చేసి ,ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పనిచేయటానికి అంగీకరించి ,ఏప్రియల్ 26 1926న బాధ్యతలు స్వీకరించారు. ఆ రోజునే ఆంధ్ర యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుతున్నారు. యూనివర్సిటీ సెనేట్ ఆగస్టు19నుండి కార్యకలపాలు ప్రారంభిస్తుందని ప్రభుత్వం నోటిఫై చేసింది. ఆగస్టు30 1926 న విజయవాడ "మ్యూజియం హాల్" లొ 68 మంది సెనేట్ సభ్యులు హాజరైన మొదటి సమావేశాన్ని గవర్నర్ మరియు ఛాన్సలర్ అయిన విస్కౌంట్ గోషెన్ హాక్ హోర్స్ట్ ప్రారభించి,

ప్రో-ఛాన్సలర్ గా బొబ్బిలి రాజైన, మహారాజ శ్రీ వెంకట శ్వేత చలపతి రంగారావు బహదూర్‌ని నామినేట్ చేశారు. విశ్వవిద్యాలయ అధికారిక చిహ్నాన్ని ఉపకులపతి నిర్దేశకత్వంలొ "కౌత రామమోహన శాస్త్రి గారు పూర్తి చేశారు.

మొదటి నాలుగు సంవత్సరాలు విజయవాడ నుంచి తన కార్యకలాపాలు సాగించి పూర్తి స్థాయి విశ్వవిద్యాలయంగా రూపొందటానికి అహర్నిశలు శ్రమించి , కారణాంతరాల వల్ల విశ్వవిద్యాలయాన్ని విశాఖపట్నం తరలించటానికి నిర్ణయమై, పూర్తిస్థాయి ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో, 1930 ఏప్రియల్ లొ జరిగిన ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలొ గాంధీ గారి అరెస్టు కు నిరసనగా కట్టమంచి రామలింగారెడ్డి గారి రాజీనామా అశనిపాతమైంది. జులై 30 1930 న జరిగిన సిండికేట్ సమావేశం కట్టమంచి రామలింగారెడ్డి, మొదటి ఉపకులపతి గారి నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలిపింది.జూలై 5 1930 న సెనెట్ తీర్మానించినట్లుగా, అన్ని అవాంతరాలను అధిగమించి సెప్టెంబర్ 5,1930 నుంచి నాలుగు సంవత్సరాల అద్దె ప్రాతిపదికన "హొటల్ సిసిల్ " ను కేంద్రంగా చేసుకుని,శాశ్వతంగా విశాఖపట్నం నుండి ఆంధ్ర యూనివర్సిటీ తన కార్యకలాపాలు కొనసాగించింది.

1931 లొ తెలుగు, హిస్టరీ, పాలిటిక్స్, శాఖలతొ ప్రారంభమైన విశ్వవిద్యాలయం, తర్వాత ఫిలాసఫీ, మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జువాలజి,జియాలజి,లా,ఇంగ్లీష్, ఎకనామిక్స్,కెమికల్ ఇంజినీరింగ్, ఫార్మసీ, లాంటి కోర్సులతొ పాటు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ఆర్ట్స్ 1931,జయపూర్ విక్రమదేవ్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 1932,ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 1955, డా.బి.ఆర్.అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా 1989,ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ 2006,ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ 2010, లను ప్రారభించి దినదిన ప్రవర్ధమానమైంది. ఆంధ్ర యూనివర్సిటీ ప్రారంభించేనాటికి ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలొ కేవలం ఒక మెడికల్ కాలేజ్, రెండు కాలేజీలలొ ఫిజిక్స్, ఒక కాలేజిలొ కెమిస్ట్రీ, ఏ కాలేజిలో కూడ బోటని, జువాలజి లేదు. ఒక ఇంజనీరింగ్ స్కూల్, మాత్రమే ఉంది. ఎక్కడా లా కాలేజి, అగ్రికల్చర్ కాలేజి ,మహిళా కళాశాలలు లేవు.ఇలాంటి విద్యా వెనుకబాటుతనాన్నుంచి , మొదటి ముగ్గురు ఉపకులపతుల ముందుచూపు, దీర్ఘకాలిక ప్రణాళికలు,తరువాతి ఉపకులపతుల పాలనాదక్షత వల్ల,1954 వరకు ఎనిమిది జిల్లాల్లో,1976 వరకు ఏడు జిల్లాల్లో నాలెడ్జ్ కమీషన్ సిఫార్సులు (2008) అమలు చేసే సమయానికి 5 జిల్లాల్లో విస్తరించిన విశ్వవిద్యాలయం ప్రస్తుతం రెండు జిల్లాలకే పరిమితమైనప్పటికీ 450 ఎకారాల సువిశాలమైన క్యాంపస్,6 యూనివర్సిటీ కాలేజీలు,100 పైగా విభాగాలలొ 270 పైగా కోర్సులు, 140, భవనాలు,17 పరిశోధన కేంద్రాలు , ఆగ్రో ఎకనమిక్ రీసెర్చ్ సెంటర్, జనాభా పరిశోధన కేంద్రం, సిబ్బంది పిల్లలకు రెండు పాఠశాలలు(తెలుగు, ఇంగ్లీష్ మీడియం)దాదాపు 20 బాలుర, 5బాలికల,5 విదేశీ విద్యార్థుల వసతి గృహాలు,3 డిస్పెన్సరిలు,300 కి పైగా స్టాఫ్ క్వార్టర్స్, 4 గెస్ట్ హౌసెస్, 5 క్యాంటీన్లు, ఫ్యాకల్టీ క్లబ్, ఎంప్లాయ్మెంట్ అండ్ గైడెన్స్ బ్యూరో, కోఆపరేటివ్ సొసైటీ, దేశంలొనే మొదటి దూరవిద్య కేంద్రం(1972), బ్యాంకులు,పోస్ట్ ఆఫీస్, లాంటి భౌతిక,వనరులు, వసతులతొ పాటు , 5 లక్షల పుస్తకాలు,300 పైగా దేశ,విదేశీ జర్నల్స్,8,000 పైన ఈ జర్నల్స్, 15,000 పైగా వినియోగదారులు ఉన్న అతి విశాలమైన గ్రంథాలయం, ఏటా 1000 పైగా పరిశోధన పత్రాలు,400 పైగా పి.హెచ్.డీలు, 100 పైగా సెమినార్లు,400 ఎండోమెంట్ అవార్డులు, లాంటి మేధోవనరులతొ పాటు ,వేయిమందికి పైగా విదేశీ విద్యార్థులతొ విశ్వవిద్యాలయం అలరారుతోంది.

కట్టమంచి రామలింగారెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ గార్ల చొరవ ఫలితంగా దిగ్గజ ఉపాధ్యాయులను విశ్వవిద్యాలయానికి ఆహ్వానించారు. డా. శేషాద్రి, డా.వి.కె.ఆర్.వి.రావు, డా.వి.యస్.క్రిష్ణ , డా.శ్రీనివాస అయ్యంగార్, డా.సూరి భగవంతం,హిరేన్ ముఖర్జీ, డా.సచ్చిదానందమూర్తి, మల్లంపల్లి సోమశేఖర శర్మ, మామిడిపూడి వెంకట రంగయ్య, ఓరుగంటి రామచంద్రయ్య, డా.బి.ఆర్.రావు, మహదేవన్, సి.వి.రామన్, లాంటి లాంటి ప్రఖ్యాత విద్యావేత్తలు తమ మేధస్సు తొ విశ్వ విద్యాలయాల లక్ష్యాలైన బోధన, పరిశోధన, విస్తరణ లకు వన్నెలద్దారు.వారు వేసిన మేధోపునాదుల పైన నేటికీ జాతీయ స్థాయి అన్నిరకాల, విద్యార్యాంకింగ్ లలొ ఆంధ్ర విశ్వవిద్యాలయం తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూనే ఉంది.విశ్వవిద్యాలయ ఏర్పాటుకు,అభివృద్ధికి కృషి చేసిన ఎవరి శ్రమ వృధా పోలేదు. ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతితో పాటు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న తొ సహా అన్నీ అవార్డులు,పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ లు ఈ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులకు లభించాయి. ఇక భారత రాజకీయాలలొ ఈ యూనివర్సిటీ పాత్ర అనన్య సామాన్యం. ఒక్క ప్రధానమంత్రి పదవి తప్ప, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి,లోక్ సభ స్పీకర్, ముఖ్యమంత్రి, గవర్నర్లు, సుప్రీంకోర్టు,హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, స్పీకర్లు, యూజీసీ ఛైర్మన్ లు, వైస్ ఛైర్మన్ లను విశ్వవిద్యాలయం జాతికి అందించింది. ఈ మధ్యకాలంలో ఇది ఉప కులపతుల కేంద్రంగా మారింది.

పండిట్ మదన మోహన్ మాలవ్యా తన యావదాస్థిని బెనారస్ హిందూ యూనివర్సిటీ ఏర్పాటు కోసం దానం చేశారు, అలాగే ప్రముఖ విద్యావేత్త , సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్,గడప గడపకు వెళ్లి విరాళాలు సేకరించి ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ ఏర్పాటు కు కృషి సల్పారు. అలా ఆంధ్ర విశ్వ విద్యాలయానికి, తన యావదాస్థిని దానం చేసిన "మాలవ్యాలు" కానీ గడప గడపకు తిరిగి విరాళాలు సేకరించిన "అహ్మద్ ఖాన్లు" గాని లేరు. ఇది పూర్తిగా ఈ ప్రాంత మహరాజులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు ప్రజల భాగస్వామ్యంతొ తనను తాను నిర్మించుకుని కాలగమనంలొ ఆంధ్ర ప్రాంత ప్రజల విద్యావసరాలు తీర్చడం మాత్రమే కాకుండా తన విద్యాగంధపు సువాసనలు దేశవ్యాప్తంగా పరివ్యాప్తమయ్యేలా చేసుకుంది.

ఇంతటి చారిత్రక, సాంస్కృతిక, సామాజిక, విద్యా నేపథ్యం ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం అన్ని ప్రముఖ విద్యాసంస్థల లాగే అనేక గుణాత్మక, పరిణామాత్మక మార్పులకు లోనయింది. జ్ఞాన సముపార్జనే లక్ష్యంగా ఉండే విశ్వవిద్యాలయాలు, విద్యార్థి లోకం కాలక్రమేణా ఉపాధి లక్ష్యంగా తయారవ్వాల్సిన పరిస్థితి.పరిశ్రమల అవసరాలంటూ కొత్త కోర్సులు, సిలబస్, రూపొందించుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఏర్పడింది.త్వరితగతిన ఉపాధి అనే ముందుచూపుతొ అత్యధిక విద్యార్థులు పదవ తరగతి తర్వాత సైన్స్ గ్రూపుల పట్ల మొగ్గు చూపటం వల్ల, సమాజ సమతుల్యతకు అవసరమైన కొన్ని సాంప్రదాయ కోర్సులు తమ ఉనికిని కోల్పోతున్నాయి,ఏవో కొన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మినహాయిస్తే దేశంలోని అన్ని సాంప్రదాయ విద్యాలయాలది ఇదే పరిస్థితి దీనికి ఆంధ్ర విశ్వవిద్యాలయం మినహాయింపు కాదు. ప్రపంచీకరణ తర్వాత విద్యా వ్యవస్థలొ వచ్చిన గణనీయమైన మార్పుల వల్ల భారతీయ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ స్థాయిలో పోటి పడాల్సిన తక్షణం అవసరం ఏర్పడింది.శాస్త్ర సాంకేతిక రంగాలలొ భారతదేశానికి నోబెల్ బహుమతులు సంపాదించిన నాలుగు విశ్వవిద్యాలయాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకటి. పూర్తిగా ప్రాంతీయ, విద్యా అవసరాల కోసం ఏర్పడిన ఈ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెంది ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తన ఆగమనాన్ని చాటుకోవడం ద్వారా మాత్రమే విశ్వవిద్యాలయం రెండవ శతాబ్దంలోకి సగర్వంగా ప్రవేశించగలదు. తద్వారా ఇది భారతీయ విద్యా భవిష్యత్ కు చిరునామాగా మారగలదు.దానికోసం పాలకులు, ఆచార్యులు, పరిశోధకుల నిరంతర కృషి అనివార్యం.

**డాక్టర్ శామ్యూల్ జాన్ ఆదూరి**
**ఫ్యాకల్టీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి,**
**ఆంధ్రా యూనివర్సిటీ.**
**8317563725**

2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 3

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with In 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 178 విశాఖపట్నం, 26 ఏప్రిల్ 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# పిఠాపురంలో రూ100 కోట్లతో అభివృద్ధి పనులు : పవన్





**కాకినాడ, విశాఖ సమాచారమ్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో గడిచిన తొమ్మిది నెలలోనే రూ 100 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్టు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఈ పనుల శంకుస్థాపనకు రావడం జరిగిందన్నారు. గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో, ఆయన ఆశీస్సులతో ఈ రోజున తొమ్మిది నెలల లోపే హామీలను నెరవేస్తున్నందుకు తాను గర్వి స్తున్నాను అన్నారు. పిఠాపురం ప్రజల కోరిక మేరకు వంద పడకల ఆసు పత్రికి రూ 34 కోట్ల తో శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. అదే విధంగా ఆసుపత్రిలో ఓపి వార్డు , మార్చురీ వార్డు, దయాలసిస్ మరియు బ్లడ్ బ్యాంక్‌లకు అధునాతనమైన సాంకేతిక మిషలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఉన్న ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చెరువుగా అందుబాటులో ఉంటాం అన్నారు. అదే మాదిరిగా గతంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఉన్నటువంటి శ్రీరాముల వారి ఆలయం సంబంధించి హరికథ బోధించే వేదశాల మందిరాన్ని రూ 48 లక్షలు అంచనా తో నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే ఉప్పాడ కొత్తపల్లి మండలంలో ఇచ్చిన హామీ మేరకు సుమారు 10 నుండి 15 వేల సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనుటకు అవకాశం కల్పిస్తూ రూ రెండు కోట్ల అంచనా తో టీటీడీ కళ్యాణ మండపం శంకుస్థాపన చేయడం కూడా నేడు జరిగిందన్నారు. ...(మిగతా 7లో)

# పాక్ పౌరుల జాబితా పంపండి

## రాష్ట్రల సిఎంలకు అమిత్ షా ఆదేశం

## అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ :** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి..



వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను ...(మిగతా 7లో)

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు

## చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు



**అమరావతి :** కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని ...(మిగతా 2లో)

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

## అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

## ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి

**విశాఖపట్టణం, విశాఖ సమాచారమ్ :** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ...(మిగతా 2లో)



# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు :** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి ...(మిగతా 7లో)

# జమ్ముకశ్మీర్ నరమేధం దారుణం

## విజయవాడలో జనసేన మానవహారం




**విజయవాడ :** జమ్ముకశ్మీర్‌లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ- ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని ...(మిగతా 7లో)

# బందిపొరాలో ఎన్‌కౌంటర్..

## లష్కరే టాప్ కమాండర్ హతం..



**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ...(మిగతా 7లో)

# తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ .. ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్



**పాకిస్థాన్ :** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికా (USA) కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి) తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?" అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది" అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

**నియంత్రణ రేఖకు పాక్ సైనికులు..**

మరోవైపు, ఉద్రిక్తతల ...(మిగతా 7లో)



# పీఎస్ఆర్ ఆంజనేయులుకు మూడు రోజుల కస్టడీ

**అమరావతి:** ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సీఐడీ అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించ నున్నారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ ...(మిగతా 7లో)

# వెలుగు నింపిన చేయూత

**దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి.**

**దివ్యాంగులకు రూ. 49.01 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ**




**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** దివ్యాంగులు తమలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అందులో భాగంగానే ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. దివ్యాంగుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఐడీబీఐ బ్యాంకు సామజిక భాద్యత కార్యక్రమం లో భాగంగా అలీంకో సంస్థ తయారుచేసిన రూ.49.01 లక్షల విలువైన 380 అత్యాధునిక ఉపకరణాలను శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వేదికగా 241 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ దివ్యాంగులు తమలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అందులో భాగంగానే ఈ ...(మిగతా 7లో)

2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 4



# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక జీవీఎంసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన "మలేరియా అంతం మనతోనే " అనే నినాద ఇతివృత్తతో జివిఎంసి కార్యాలయం నుండి అనకాపల్లి పట్టణ ఆర్టీసీ బస్ స్టాండ్ వరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అధ్యక్షతన ,జిల్లా మలేరియా అధికారి పర్యవేక్షణ లో ప్రపంచ మలేరియా దినం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించటం జరిగిందని, మలేరియా నివారించటం మన అంది చేతుల్లో ఉందని , ప్రతి ఒక్కరూ మలేరియా నివారణ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.శాంతి ప్రభ, జీవీఎంసీ జోనల్ కమిషనర్, జిల్లా ఆరోగ్య ప్రోగ్రాం అధికార్లు, జిల్లా మలేరియా అధికారి శ్రీ వరహాలు దొర,వైద్యాధికార్లు , మలేరియా అధికార్లు, మలేరియా సూపర్వైజర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆరోగ్య పర్యవేక్షకులు ఏ ఎన్ ఎం లు, ఆశా లు పాల్గొన్నారు.

# పరిశుభ్రత తోనే ఆరోగ్యం కాపాడుకోవాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ జయ శ్రీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత తోనే ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద మురికి నీరు ఎక్కువగా నిలవ ఉండటం వలన దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. దోమలు కుట్టడం వలన ముఖ్యంగా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. విపరీతమైన తలపోటు, చలి జ్వరం కండరాలు నొప్పులు, వాంతులు,మొదలగు లక్షణాలు కనిపిస్తాయి .వ్యాధి ముదిరితే తీవ్ర రక్తహీనత వచ్చి కాలేయం కూడా దెబ్బతిని రోగి కోమలోకి వెళ్లే ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఇంటి చుట్టుప్రక్కల పడేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు, పనికిరాని సామాన్లు, లేకుండా పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆమె తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్.హారిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్. సాయిరాం. పీ.హెచ్.ఎన్. జానకి రామన్, హెచ్. వి. పి. రత్నం, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ఫార్మాసిస్టు విజయ్ కుమారి, ఎల్. టీ అన్నపూర్ణేశ్వరి, ఎం పి హెచ్ ఎ రాజు ఎ.ఎన్.ఎం.లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పదోన్నతి కోటాను తగ్గించడం తగదు



**కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగులలో పరిపాలనాధికారులకు ఎంపీడీవో పదోన్నతి కోటాలో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి ఎస్ అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7వ తేదీన ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం. 35 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఎంపీడీవో పదోన్నతులను 50 శాతం నుండి 34 శాతానికి తగ్గించారని ఇది ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలుగ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇ%శీ%దుకు నిరసనగా వారు నల్ల రిబ్బన్ లను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి అరుణ జూనియర్ అసిస్టెంట్ జి దివ్య స్వరూప టైపిస్టు బివిఎంఆర్ కుమార్ ఆఫీస్ సబార్డినేట్ అప్పారావు పాల్గొన్నారు.

# పదిలో శత శాతం ఉత్తీర్ణత మేడిచర్ల విద్యార్థుల ప్రతిభ






**కె .కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** మండలంలో మేడిచర్ల ఉన్నత పాఠశాలలో గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా మండలంలో నిలిచింది. అసం జస్మిత 539 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థులు సాధించిన విజయం వెనుక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి అవసరమైన మెలకువలను నేర్పించి మండలంలోని శత శాతం సాధించిన పాఠశాలగా నిలిపేందుకు ఉపాధ్యాయుల కృషి అమోఘమని పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జీవీఎన్ సదానంద చెప్పారు. పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# అంతర్గత భద్రత వైఫల్యం కారణంగా జరిగిన దాడికి కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ కాంగ్రెస్ నాయకుడు డా విజయ్ చంద్ర పెహల్గామ్ ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు అయన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

అంతర్గత భద్రత వైఫల్యం గా జరిగిన ఉగ్రదాడిని పరిగణించాలని అయన భారత ప్రభుత్వాన్ని కోరారు. నిఘా సంస్థలు హెచ్చరించినా ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని అయన అన్నారు. ఉగ్రవాదం పై 'జీరో టాలరెన్స్' కాంగ్రెస్ పార్టీ విధానమని అయన గుర్తు చేశారు. భద్రతా ప్రమాణాలు పెంచి ఉగ్రవాదాన్ని అణచివేయడంలో బీజేపీ విఫలమయిందని అయన అన్నారు.

కేవలం ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూ రక్షణ రంగాన్ని బలహీన పరుస్తూ ఉండడం, అయినా ప్రేరేపిత సానుభూతి పరులు జబ్బలు చెరుచుకోవడం, ఆ ఘటనల ఆధారంగా సినిమాలు తీసి నట, తెర భక్తులను తమకు అనుకూలంగా మార్చుకోవడం బీజేపీకి పరిపాటిగా మారిందని అయన పేర్కొన్నారు. ఈ ఘటనను అవకాశంగా చేసుకొని సానుభూతి పొందాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ సానుభూతి పరులు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారం అపాలని అయన కోరారు. దాడికి కారణమైన ముష్కరులు ముస్లీములు అయినందువల్ల దేశీయ ముస్లీములు ఇబ్బంది పడేలా రాజకీయ పార్టీల కార్యకర్తల వైఖరి ఉండకూడదని అయన అన్నారు. రాజకీయ లబ్ది కోసం దేశీయ ముస్లీములు ఇబ్బంది పడేలా ప్రభుత్వం వ్యవహారించవద్దు అని అయన కోరారు. నోవా మ్యూజిక్ ఫెస్టివల్ మీద హ్బాల్లా దాడి తరహాలో పెహల్గం విహార కేంద్రం పై ముష్కరులు దాడి చేసారని అయన అన్నారు. అంతర్జాతీయ సమాజం ఈ ఘటను ఖండించాలని కోరారు.

# కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య

## సంఘటనకు నిరసనగా జాప్ యూనియన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** పరాయి దేశం అండ చూసుకొని ఉగ్రవాదులు పెట్టరేగిపోవడం అత్యంత హేయమైన చర్య అని, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం పర్యాటక ప్రాంతంలో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన అమానుషమైన దాడిని ఖండిస్తూ, బాధితులకు సంఘీభావం తెలుపుతూ, జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక అబీద్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీ కన్య సెంటర్ వరకు కొనసాగింది. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి- దేశ ఐక్యత చాటించాలి అనే నినాదాలతో ర్యాలీ అధ్యంతం మారుమోగింది. ర్యాలీ అనంతరం శ్రీ కన్య సెంటర్ లో మానవహారం ఏర్పాటుచేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాప్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి వేణు మాట్లాడుతూ, అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదమూకల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దాడులకు కారణమైన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి ఉగ్రవాద దాడులవల్ల పర్యాటక రంగం కుదేలు అవుతుందన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు మాట్లాడుతూ, స్విట్జర్లాండ్ లాంటి కాశ్మీర్ మన దేశ పర్యాటక రంగానికి ఊతమన్నారు. ఉగ్రవాదుల చర్యకు ప్రపంచమంతా బాధపడుతుందన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాయుడు మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీ టీవీ ఎస్ ఆర్ కె రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోసూరి రామకృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి రుత్తల శ్రీనివాసరావు, స్థానిక వాసవి క్లబ్ సభ్యులు, ఆయుష్మాన్ క్లబ్ సభ్యులు, రోటరీ క్లబ్ సభ్యులు, నవ్య లయన్స్ క్లబ్ సభ్యులు, శాప్ కోచ్ అబ్బు, నింజాస్ అకాడమీ బాక్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు, నాలుగు మండలాల జాప్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా భగీరథ జయంతి

## జీవో విడుదల చేసిన సవితమ్మ



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ సవితమ్మ సహాయ సహకారాలతో సగరుల ఆత్మ అభిమానాన్ని గుర్తించి శ్రీ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండగగా మే నెల 4 వ తేదీన వైశాఖ శుద్ధ సప్తమి ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరిపించుటకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో విడుదలకు రాష్ట్రగౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర జోన్1 కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు విశేషంగా కృషి చేశారని వారికి సగరుల తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అనకాపల్లి పార్లమెంటు బీసీ కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సగర సాధికారిక కన్వీనర్ రాసన బోయిన శ్రీనివాసరావు, 86 వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ములికి లోవరాజు, విశాఖపట్నం సగర సాధికారిక నాయకులు దోనాద్రి అప్పలనాయుడు, అనకాపల్లి జిల్లా సగర సాధికారిక నాయకులు నక్క ప్రసాద్, గారపాటి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# గ్రామంలో నీటి సమస్య పరిష్కరించిన కొప్పిశెట్టి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉద్దండపురం గ్రామం లో ఇటీవలే తలెత్తిన మంచినీటి సమస్యను పరిష్కారించడం లో ప్రముఖ పాత్ర వహించిన నక్కపల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంటేష్ కి గ్రామ ప్రజల తరుపున, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరుపున టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాము అని తెలిపారు.

# వెదుళ్ళగడ్డ అడ్డ గా చెలరేగిపోతున్న ఇసుకాసురులు..!

- అక్రమార్కులకు వరంగా మారిన ఉచిత ఇసుక..!!
- ట్రాక్టర్ల సహకారంతో రాజాం గ్రామంలో భారీగా ఇసుక నిల్వ పోగులు..!!
- అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్న ఇసుక దందా..!!
- భారీగా లంచాలు ముట్ట చెప్పినట్టు వస్తున్న పలు ఊహాగానాలు..!!

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ప్రధాన వంతెనలలో ఒకటైన వెదుళ్ళ గడ్డ వంతెనను ఆనుకొని ఇసుక తవ్వకాలు చేపడుతూ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా గృహం నిర్మించుకోవడానికి ఉచిత ఇసుక పాలసీని తెచ్చినప్పటి నుంచి ఇసుక వ్యాపారులుకు అడ్డు అదుపు లేకుండా ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేపడుతున్నారు. ఇదే అదనుగా రాజాం గ్రామ సమీపంలో ఉన్న వెదుళ్ళ గడ్డ వంతెనను ఆనుకొని పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని రాజాం గ్రామంలో డంపింగ్ చేయడం జరుగుతుందని

అక్కడనుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా లారీల ద్వారా పట్టణ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని గత నెల రోజులుగా ఇసుకతవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ట్రాక్టర్ల యజమానులను ప్రశ్నిస్తే పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కూడా ఇదే మార్గం ద్వారా రోజు వెళతారని వాళ్లే అడగడం లేదని మీడియా ప్రతినిధులు ఎందుకు అడుగుతున్నారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఇసుక తవ్వకాలు చేపట్టడం వలన మండలంలో ఇప్పటికే రెండు వంతెనలు కూలిపోయి రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ వంతెన కూడా కూలిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే వంతెన కింది భాగంలో పిల్లర్లు దెబ్బతిన్నాయని అదేవిధంగా కందిపూడి గ్రామానికి వెళ్లే గ్రోయిన్ దెబ్బతినడం వలన అక్కడ రైతులకు సాగునీరు అందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విధంగా ఇసుక తవ్వకాలు జరగడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని దీనిపై స్థానిక తహసిల్దార్ ఎం లక్ష్మిని వివరణ అడగగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని త్వరలోనే చర్యలు చేపడతారని చెప్పడం జరిగింది దీనిపై త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వంతెనకు ముప్పు తప్పదని ఇకనైనా అధికారుల సత్వరమే చర్యలు తీసుకోకపోతే వారిపై వస్తున్న పలు ఆరోపణలకు బలం చేకూరే అవకాశం ఉందని పలువురు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.

# అందరి లోను మార్పు తోనే మలేరియా అంతం

- తురకలపూడి వైద్యధికారిణి డి. సంధ్య రాణి
- ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డి. సంధ్య రాణి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై 'మలేరియా అంతం మన తోనే 'అనే నినాదం తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డి. సంధ్య రాణి మాట్లాడుతూ అందరి లోను మార్పు వస్తేనే మలేరియా అంత మవుతుందని పరిసరాలు పరిశుభ్రత తో మలేరియా, వైరల్ జ్వరాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆడ ఎనాఫీల్ దోమ ద్వారా సంక్రమించే మలేరియా ను నివారించవచ్చునని తెలిపారు. ఇంటి పరిసరాల్లో, కాలువల్లో మురుగు, నీల కుండీలు, టైర్లు, కొబ్బరి బొండాలు తదితర ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా వారానికి ఒకసారి శుభ్రపరచుకోవడం ద్వారా మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చునని, తద్వారా మలేరియా, పైలేరియా, డయేరియా, వైరల్ జ్వరాలు బారిన పడకుండా ఆరోగ్యం గా జీవించడానికి ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రత పై శ్రద్ధ చూపాలని సూచించారు. తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఫార్మసీ చంద్రమౌళి, హెచ్ ఎస్, ఏ ఎన్ ఎం లు, ఆశ, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు కథా రచయిత కాకాని చక్రపాణి

## నేడు జయంతి



కాకాని చక్రపాణి తెలుగు కథా రచయిత. మానవ జీవన సంఘర్షణలను, అక్రోశాలను, అత్మీయతానుబంధాలను హృద్యమైన శైలిలో రూపుదిద్దగల శిల్పి అయన. వీరు దాదాపు పన్నెండు నవలలు, ఎన్నో కథలు లెక్కకు మించిన అనువాదాలు, వ్యాసాలు ప్రకటించారు.

కాకాని చక్రపాణి గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో 1942, ఏప్రిల్ 26వ తేదీన శ్రీరాములు, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు వీరు మంగళగిరి సి.కె.ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం ముగించి, ఉన్నత విద్యను గుంటూరులో కొనసాగించారు. 1966లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇరువురు కుమారులు. 1993లో భార్య మరణించగా 1999లో పునర్వివాహం చేసుకున్నారు. 1970లో ఇంటి నుండి తిరుపతికి 600 కి.మీ.ల దూరం కాలినడకన ప్రయాణం చేయడం వీరి జీవితంలో ముఖ్య ఘట్టం. వీరు హైదరాబాద్లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో 1974 నుండి 2000 వరకు 37 సంవత్సరాలు ఆంగ్లభాషా బోధకులుగా పనిచేసి పదవీవిరమణ చేశారు. ఆంగ్ల బోధన వీరి వృత్తి తెలుగు సాహిత్యం పట్ల ఆసక్తి వీరి వ్యావృత్తి మనిషి మృదుభాషి. తను విభేదించే విషయంలో సైతం ఎదుటివారిని నొప్పించని తత్త్వం వీరిది. స్నేహితులతో కబుర్లంటే ఇష్టపడతారు. తెలుగు నవలా సాహిత్యంపై సోమర్సెట్ మామ్ ప్రభావం అన్న అంశంపై పరిశోధన చేసి పిహెచ్.డి పట్టం పొందారు.

డా. కాకాని చక్రపాణి ఎన్నో నవలలు, వందలాది కథలు విమర్శ వ్యాసాలు రచించారు. కథలు, నవలలు, చరిత్ర గ్రంథాలు, ఇంగ్లీషు నుండి తెలుగులోకి, తెలుగు నుండి ఇంగ్లీషులోకి అనువదించారు. తమ పరిశోధనలో భాగంగా మామ్ రాసిన ఆఫ్ హ్యూమన్ బాండేజ్ నవలను అనువదించారు. ఇటీవలే ద్రావిడ విశ్వవిద్యాలయం కోసం రాజశేఖర చరిత్ర, మైదానం, చివరకు మిగిలేది, అల్పజీవి నవలలను ఫోర్ క్లాసిక్స్ ఆఫ్ తెలుగు ఫిక్షన్ పేరిట ఆంగ్లంలోకి అనువదించారు. కొంచెం హాస్యం, కొంచెం వ్యంగ్యం, బోలెడంత వాస్తవికత, మానవతావాదంతో కూడుకొని ఉంటాయి ఆయన సృజనాత్మకత రచనలు. ఆంధ్రభూమి దినపత్రికలో చాలా సంవత్సారాలు "కథలు - కాకరకాయలు" అనే శీర్షిక నిర్వహించారు

కాకాని నాలుగు కథా సంపుటాలను ప్రచురించారు. అవి "థ్రిల్లింత", "నివురు", "పతితపావని", "మనిషి". అందులో ఒకదానికి డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డి ముందుమాట రాస్తూ 'చిత్తవృత్తుల్ని ఆడించే శక్తుల్ని ఈ రచయిత తన కథల్లో ఒక అన్వేషకుడిగా పట్టుకో డానికి ప్రయత్నించాడు. మనిషిని మనిషిగా, ఒక సామాజిక సాంస్కృతిక మూర్త పదార్థంగా పరిశీలించాడు. మనుష్యులు కోల్పోతున్న ఆపేక్షలను గుర్తించాడు. పోగొట్టుకుంటున్న విలువల్ని చర్చించాడు' అంటారు. అసలు మనిషికి స్వేచ్ఛ వున్నదా, వుంటే ఆ మేరకు ఏ వ్యక్తి అయి నా జీవించగలడా, ఆ గీతలు గీచే సమాజ ప్రభావం ఎలాం టిది అన్న అతి గహనమైన విషయాన్ని చక్కటి శిల్పంతో దిద్దిన కథ 'నిస్వార్థం'. మెరుపు తీగలాటి వివేకవతి అయిన భార్య వుండి కూడా వీధుల వెంబడి కుక్కల్లాగా తిరిగే భర్తను, సంయమనం నిండిన ఛీత్కారంతో చిత్రించింది 'చుక్కల్లో చంద్రుడు' కథ. 'మరమరాలు బఠాణీలు అందులో సామ్యవాదం 'లోని నారాయణరావు, 'రెండు ముఖాల చంద్రుడు' లోని రామచంద్రం, 'మహా పర్వతంగా మరుగుజ్జు'లోని రామం నేటి కాలంలోని పురుషకు సంస్కారానికి ప్రతినిధులు. స్త్రీ పురుష సంబంధాలను వేర్వేరు కోణాలనుండి 'భార్యంటే', 'తాకట్టు', 'ఛీ! ఏం మగాడు' కథలు పరిశీలించగా 'పద్మావతీ చరణ చారణ చక్రవర్తి' మనసుకు శరీరానికి మధ్యగల శక్తివంతమైన సం బంధాన్ని చిత్రీకరిస్తుంది. ఆయన రచనలో వ్యక్తీకరించిన కొన్ని యదార్థ వాదాలు ఇలా వుంటాయి. .

వీరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తమ 75వ యేట 2017, జనవరి 2వ తేదీన హైదరాబాద్ లోని తమ స్వగృహంలో మరణించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 5



# పి.హెచ్.సి.లో మలేరియా దినోత్సవం

**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):–** ప్రపంచం మలేరియా దినోత్సవం తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిణి డాక్టర్ హారిక గుప్తా ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యత గా తీసుకోని దోమలు పుట్టకుండా చూడాలి అని తద్వారా

"జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమము"

దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులు:

మలేరియా (ఆడ అనాఫిలస్ దోమ ద్వారా)

డెంగ్యూ (ఆడ ఏడిస్ దోమ ద్వారా)

చికున్ గున్యా (ఆడ ఏడిస్ దోమ ద్వారా)

ఫైలేరియా (బోదవ్యాధి)– (ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా)

జపనీస్ ఎన్సెఫలైటిస్ (పిల్లలలో వచ్చే మెదడు వాపు వ్యాధి) (ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా).

వీటిని నివారించడానికి ముఖ్యంగా మూడు పద్ధతులు.

1) దోమలు పుట్టకుండా అదుపు చేయడం,

2) దోమలు కుట్టకుండా చూసుకోవడం,

3) దోమ కాటుకు గురైతే సరైన మందులు తీసుకోవడం.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమము ద్వారా ప్రజలందరికీ వివరంగా తెలియజేయవలసిన విషయములు:

దోమలు నిల్వ ఉన్న నీటిలోనే గుడ్లు పెడతాయి. ఈ గుడ్లు సుమారు 8 నుండి 10 రోజుల్లో పెద్ద దోమలుగా పెరుగుతాయి. పెద్ద దోమలను మనం నాశనం చేయలేము కనుక వారానికి ఒకసారి అంటే ప్రతి శుక్రవారం నిల్వ నీటిని పారబోయటం ద్వారా దోమల పెరుగుదలను నీటిలో ఉన్నప్పుడే అరికట్టవచ్చు.

దోమ పుట్ట రాదు – దోమ కుట్ట రాదు.

ఇంటి కిటికీలకు, తలుపులు దగ్గర, లెట్రిన్ వెంట్ పైపుకు మెష్




వైర్ ఏర్పాటు చేసుకోవాలి.

దోమ కాటుకు గురికాకుండా దోమ తెరల్లో నిద్రించటం, మస్కిటో రెపెల్లెంట్స్ వాడటం.

సాయంత్రం 5 నుండి 6 గంటల సమయంలో తలుపులు, కిటికీలు మూసి ఉంచటం.

పొడవాటి చేతులు కలిగిన, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా లేత రంగు దుస్తులు ధరించడం.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ లోతట్టు ప్రాంతాలు లేకుండా చూడటం.

త్రాగు నీటి నిల్వలపై మూతలు ఉంచటం.

వాడుకలో లేని కంటైనర్ లను బోర్లించి ఉంచటం.

వారానికి ఒకసారి నిల్వ నీటిని పారబోసి శుభ్రపరచి కాసేపు ఎండలో ఉంచి మరలా నింపు కోవాలి. ఒకవేళ ఆ నీరు అవసరం అనుకంటే ఒక శుభ్రమైన గుడ్డతో వేరొక పరిశుభ్రమైన పాత్ర లోనికి వడపోయ వలెను. నీటి తొట్టెలను, నీటి ట్యాంకు లను శుభ్రం చేసుకోవాలి.

మురికి నీటి నిల్వలు, మురికి కాలువలలో వారానికి ఒకసారి వేస్ట్ ఆయిల్ లేదా కిరోసిన్ వేయవచ్చు లేదా సదరు పంచాయత్ రాజ్ /అర్బన్ హెల్త్ వారి సహకారం తో ఏంటి లార్వాల్ ఆపరేషన్ చేయించడం చేయాలి

ఇంటి పరిసరాలలో పనికిరాని, పగిలిపోయిన, వాడని వస్తువులను, కంటైనర్ లను, తాగేసిన కొబ్బరి బొండాలు, టీ కప్పులు, పాత టైర్లు మొదలైనవి లేకుండా చేయడం ద్వారా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. తద్వారా దోమలు గ్రుడ్లు పెట్టే అవకాశం లేకుండా చేయాలి.

అంతేకాక వేపాకు పొగ వేయవచ్చు.

బంతి, తులసి, పుదీనా, లావెండర్, రోస్ మేరీ వంటి మొక్కలను పెంచుకొనుట వలన వాటి నుండి వచ్చే ఘాటైన వాసనకు దోమలు ఇంటి లోనికి ప్రవేశించకుండా అరికట్టవచ్చు .

ఏబేట్ (ఎబేట్ – టెమీఫాస్ అనే డింభక నాశని) తో దోమ లార్వా ను నశింపజేయు విధానము:

ఫీల్డ్ విజిట్ లో ఎక్కడైనా నీరు నిల్వ ఉండి దానిలో దోమ లార్వాలను గమనిస్తే 2.5 ఎం.ఎల్ ఎబేట్ ద్రావనం ను 10 లీటర్ల నీటి లో కలిపి knapsack స్ప్రేయర్ తో పిచకారీ చేయించడం ద్వారా దోమల అభివృద్ధిని నీటి దశలోనే అరికట్టవచ్చు.

డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు (ఎలీసా టెస్ట్) జిల్లా గవర్నమెంట్ఆసుపత్రులలో, ఏరియా ఆసుపత్రి లో ఉచితముగా చేస్తారని ప్రజలకు తెలియ చేయండి .


ప్రస్తుతం వర్షాకాలం – కనుక

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

తీసుకొనవలసిన జాగ్రత్తలు ఇప్పటినుంచే తెలియజేయమని కోరారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీ %వీ% వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎవరు అయినా జ్వరం తో భాధ పడుతూ ఉంటే దగ్గర లోని ఆరోగ్య ఉప కేంద్రం లోనిఆరోగ్యకార్యకర్తలు ను సంప్రదించమని కోరారు.

# దళిత బహుజన కలల సూర్యుడు చిలుకూరి దేవపుత్ర 73వ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** దళిత బహుజన కలల సూర్యుడు, ప్రముఖ కథా రచయిత ,విశాలాంధ్ర ప్రచురణాలయ స్వర్ణోత్సవ పురస్కార గ్రహీత కీర్తిశేషులు చిలుకూరి దేవపుత్ర గారి 73 వ జయంతిని తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంత సాహితీ మిత్రుల సహకారంతో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా వక్తలు స్పందన సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ శాస్త్రి, ఆర్ట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక మౌళి, ప్రముఖ రచయిత్రి చిలుకూరి దీవెన, విశాలాంధ్ర మాజీ మేనేజర్ చెట్ల ఈరన్న, 100 టిఎంసి రామాంజనేయులు గారు మాట్లాడుతూ దేవపుత్ర చాలా సున్నిత స్వభావి నిర్మొహమాటంగా మాట్లాడే మనస్తత్వం గలవ్యక్తి. నేను దళితుల కోసమే రచనలు చేస్తానని, కులాన్ని ఎక్కడైనా కనిపించకపోవచ్చు ,చావులో తప్ప అని అంటారని గుర్తు చేశారు. ఆయన ఆరు గ్లాసులు ఏకాకి నౌక చప్పుడు కథలు పంచమం నవల బహుళ ప్రాచుర్యం పొందడమే కాకుండా అనేక బహుమతులు గెలుచుకున్నాయి ఎంతో మంది యువ రచయితలను ప్రోత్సహించేవారు ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన సాహిత్యం సజీవంగానే ఉంటుం దని అన్నారు ప్రముఖ కవులు జిరాసం కోశాధికారి మధుర సాయి దేవ పుత్ర పై మంచి కవితను వినిపించగా డాక్టర్ అంకే రామలిం గయ్య కమ్మని స్వరముతో దేవపుత్రపై పద్యాన్ని ఆలపించారు

చం.శాస్త్రికి సత్కారం చిలుకూరి దేవపుత్ర 73వ జయంతిని పురస్కరించుకొని సీనియర్ కవి రచయిత వెన్నెల సాహితీ వేదిక ప్రధాన కార్యదర్శి అనేక అవార్డులను అందించి సాహిత్యాన్ని కవులను ప్రోత్సహిస్తున్న సాహిత్య పోషకులు కావున ఆయన సేవలను గుర్తించి చంద్రశేఖర్ శాస్త్రిని ఈ సందర్భంగా ఘనంగా శాలువాతో సత్కరించి పుస్తకాలు, జ్ఞాపికను అందించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు అధ్యక్షులు టివి రెడ్డి, విశ్రాంతి డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు,ఉమర్ అలీషా పీఠం అధ్యక్షులు రియాజుద్దీన్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, కె.ఎల్.యన్.ప్రసాద్, జె.వి.వి.నాయకులు తిరుపాలు , ప్రముఖ నాట్యాచార్యులు కత్తి విజయ్ కుమార్ ,జయరాములు, హరీష్ ,టి.యన్. రసూల్, మస్తానయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడగది ప్రార్ధనా మందిరంలో ఉజ్జీవ సభలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మేడ గది ప్రార్ధన మరియు సౌవార్తిక సహ వాసం, ఇసుకతోట వారి ఆధ్వ ర్యంలో మూడు రోజుల వార్షిక ఉజ్జీవ సభలు ప్రారంభ మైనాయి. మొదటి రోజు సభలో ఏలూరు నుండి వచ్చిన పాస్టర్ ఏ.సుకుమార్, రెవ.డా.డి. ఇనాక్ లు ముఖ్య ప్రసంగం చేసారు. సంఘ విశ్వాసులతో పాటు ఇతర ప్రాంతాల నుండి క్రైస్తవ సోదరులు ఈ సభల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.





స్థానిక సంఘ అధ్యక్షులు ఎస్.దేవ ప్రసాద్ , సంఘ పెద్దలు రమ్య రాజు, పి.రామారావు, మాణిక్యం, ప్రేమ్ బాబు ,ఇతర సంఘ పెద్దలు, స్త్రీల సమాజం అధ్యక్షురాలు పి.పుష్పలత , యువ జనులు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజం నిర్మిద్దాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జీవీఎంసీ వద్ద జరిగిన అవగాహన ర్యాలీ , ఎగ్జిబిషన్ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సిబ్బంది కృషితో 2023 కంటే 2024 లో మలేరియా పాజిటివ్ కేసుల ఉధృతి తగ్గిందని 2025 లో మలేరియా కేసుల సంఖ్య మరింత నియంత్రించాలని కోరారు. మలేరియా నియంత్రణకు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా పనిచేయాలని, మీకోసమే పనిచేస్తున్నము, మీరంతా సహకరించాలని అవగాహన కల్పించి ప్రజలను మలేరియా నియంత్రణ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ మలేరియా ప్రసాదరావు మాట్లాడుతూ మన జనరేషన్ తోనే మలేరియా అంతం కావాలని, మలేరియా నియంత్రణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి 2027 నాటికి మలేరియాను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు. మలేరియా పాజిటివ్ కేసును వీలైనంత త్వరగా గుర్తించి చికిత్స అందించి, నియంత్రణ చర్యలు పటిష్టంగా చేపట్టడం ద్వారా మలేరియా అని నిర్మూలించవచ్చని తెలిపారు. జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించి




నీటి నిల్వలు వారానికి ఒకరోజు శుభ్రపరిచేలా చూడాలని అన్నారు. ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ అవగాహన ర్యాలీకే పరిమితం కాకుండా మలేరియా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మలేరియా జ్వరాన్ని వ్యాప్తి చేసే దోమలు పెరిగే ప్రదేశాలు వాటి నిర్మూలనకు ఉపయోగించే కెమికల్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. అనంతరం మనతోనే మలేరియా అంతం అంటూ నినాదాలతో ర్యాలీ , ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా జోనల్ కార్యాలయం సిబ్బంది, సబ్ యూనిట్ కార్యాలయం సిబ్బంది, జీవీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనం నిలుపుదల

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూ కాంబికా అమ్మవారి దేవస్థానంలో ఈనెల 27 ఆదివారం నెల పండగ సందర్భంగా అమ్మవారికి అమావాస్య ప్రత్యేక పూజలు నిమిత్తం సాయంత్రం 4. 30 నిమిషాల నుండి అమ్మవారి దర్శనాలు నిలిపివేయడం జరుగుతుందని, తిరిగి సోమవారం ఉదయం 5 గంటలు నుండి అమ్మవారి పునర్దర్శనం ఉంటుందని, .ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపలి రాంబాబు, తెలిపారు. భక్తులు సహకరించవలసిందిగా వారు కోరారు.




# ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు ఘన నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** స్థానిక అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ అటానమస్ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ రెడ్డి, డీన్ ఎడ్మిన్ డాక్టర్ కె ఎస్ ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు ఘన నివాళి అర్పించారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు ఉగ్రదాడిని ఉద్దేశిస్తూ మరణించిన పర్యాటకులకు మౌనం పాటించారు. ఇటువంటి. బాధాకరమైన సంఘటనలు జరిగినందుకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎన్నో కుటుంబాలు మరియు చిన్నపిల్లలు తల్లిదండ్రులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్నటించిన గేమ్చేంజర్, వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్, ఈ ఆదివరం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వారంవారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్నసెన్సేషనల్ మూవీ గేమ్ ఛేంజర్. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ప్రముఖనిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గాఅందిస్తోంది జీ తెలుగు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారాఅద్వానీ జంటగా నటించిన యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ ఛేంజర్ ఈ ఆదివారం(ఏప్రిల్ 27)సాయంత్రం 5:30గంటలకు జీ తెలుగులో మాత్రమే!


ఈచిత్రం విశాఖపట్నంలో కొత్తగా నియమితులైన కలెక్టర్ రామ్ నందన్ ఐఏఎస్ (రామ్ చరణ్)చుట్టూ తిరుగుతుంది. అతని నిజాయితీ, అంకితభావం అతన్ని ముఖ్యమంత్రి సత్యమూర్తి(శ్రీకాంత్) కుమారుడైన బొబ్బిలి మోపిదేవి (ఎస్జె సూర్య)తో విభేదాలకుదారితీస్తుంది. మోపిదేవి అక్రమ కార్యకలాపాల్లో లీనమై ఉంటాడు. రామ్ తనకు ఎదురయ్యేసవాళ్లను ఎలా ఎదుర్కొంటాడు? రామ్ ముఖ్యమంత్రి అవుతాడా? మోపిదేవి తనఆశయాల కోసం ఎంత దూరం వెళ్తాడు?అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యేగేమ్ ఛేంజర్ సినిమా చూసేయండి!

ఈ సినిమాలోగ్లోబల్ స్టార్ రామ్ చరణ్,కియారా అద్వానీ, ఎస్జెసూర్య, అంజలి, శ్రీకాంత్, సముద్రఖని వంటిప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై రూపొందినఈ సినిమాకి ఎస్ థమన్ సంగీతం అందించారు. ఆకట్టుకునే కథ, కథనం, భావోద్వేగాలు కలగలసిన యాక్షన్, పొలిటికల్ ఎంటర్టైనర్ గేమ్ ఛేంజర్ మీరూ మిస్ కాకండి!

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ/టెట్ – చరిత్ర

### సామ్రాజ్యాలు - గణతంత్రాలు - ఆవిర్భావం



22. కిందివారిలో గణాలకు చెందిన ప్రఖ్యాత బోధకులు ఎవరు?
1) బుద్ధుడు 2) మహావీరుడు 3) చాణక్యుడు 4) 1, 2

23. మగధ రాజ్యం బలమైన రాజ్యంగా ఎదగడానికి కారణాలు –
1) ఇనుప ఖనిజ నిక్షేపాలు ఉండటం
2) గంగానదికి ఇరువైపులా విస్తరించి ఉండటం
3) రాజ్య భూభాగంలో అడవులు ఉండటం
4) పైవన్నీ

24. కిందివాటిలో గణ అసెంబ్లీ గురించి సరైంది కాదు?
1) మహిళలు, వేతనజీవులు సభలో పాల్గొన్నారు.
2) గణాన్ని పాలకుల సమూహం పాలించింది.
3) సమావేశాలు, చర్చలు నిర్వహించాయి.
4) ఉమ్మడి ప్రయోజనాల సమస్యలపై సమావేశాలు నిర్ణయాలు తీసుకున్నాయి.

25. బుద్ధుడు, మహావీరుడు దేనికి చెందినవారు?
1) నాడులు 2) గణాలు 3) సుబాలు 4) మండలాలు

26. మగధ రాష్ట్రానికి ఉత్తరం వైపు ఉన్న గణతంత్ర ప్రభుత్వం?
1) అవంతి 2) అస్మక 3) చేది 4) వజ్జి

27. మహాజనపద కాలంలో రాజులు ఎంత పన్ను వసూలు చేసేవారు?
1) 1/2 2) 1/4 3) 1/6 4) 1/8

28. ఏ రాజ్యం గంగానదికి ఇరువైపులా వ్యాపించింది?
1) వజ్జి 2) మగధ 3) అస్మక 4) కురు

29. ఎవరి కాలంలో మగధ రాజ్యం భారతదేశంలోని వాయవ్య ప్రాంతం నుంచి ఒడిశా వరకు విస్తరించింది?
1) మహాపద్మనందుడు 2) అజాతశత్రువు 3) బింబిసారుడు 4) శాతకర్ణి

30. కిందివాటిలో మగధకు సంబంధించి ఏది నిజం?
1 భూమి తక్కువ సారవంతమైంది.
2 మహాపద్మనందుడు మగధ రాజు.
3 దీని ఉత్తరాన ఇనుప ఖనిజ నిక్షేపాలున్నాయి.
4 మగధ తపతి నది ఒడ్డున ఉంది.

31. కిందివారిలో మగధ పాలకులు కానివారు?
1) అజీవక 2) అజాతశత్రువు 3) బింబిసారుడు 4) మహాపద్మనందుడు

32. కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.
1) నేత కార్మికులు – వస్త్రం
2) వడ్రంగులు – పెయింట్ చేసిన బూడిద రంగు సామాన్లు.
3) కుమ్మరులు – ధాన్యాలు వండటానికి పాత్రలు
4) కమ్మరి – నాగలి, కొడవలి

33. గృహపతులు చెల్లించిన పన్ను ఏది?
1) బాలి 2) భాగ 3) ఉద్రంగ 4) సర్దేశముక్

34. బౌద్ధ సన్యాసుల నివాస సలాలను ఏమంటారు?
1) దేవాలయాలు 2) విహారాలు 3) స్తూపాలు 4) చైత్యాలు

35. ఇది మహాజనపదం కాదు –
1) మగధ 2) కంచి 3) గాంధార 4) కాశీ

36. మహాజనపదాల్లో భూ యజమానిగా ఎవరు ఉండేవారు?
1) భర్తుకా 2) గృహపతులు 3) రాజు 4) దాసులు

37. ఈ నదులు హిమాలయాల నుంచి ఒండ్రు మట్టి తెచ్చి ఏడాది పొడవునా ప్రవహిస్తాయి?
1) గంగా, యమున 2) నర్మద, తపతి 3) గోదావరి, కావేరి 4) కృష్ణా, కావేరి

38. కిందివాటిలో మగధ రాజధాని నగరం?
1) అమరావతి 2) విజయపురి 3) పాటలీపుత్రం 4) హస్తినాపురం

39. దక్షిణ భారతదేశంలోని మహాజనపదం?
1) కురు 2) అస్మక 3) అంగ 4) మగధ

40. గణాల నుంచి ప్రసిద్ధ ఉపన్యాసకులు?
1) అజాతశత్రువు, బింబిసారుడు
2) మహావీరుడు, బుద్ధుడు
3) అశోకుడు, బింబిసారుడు
4) ఎవరూకాదు

41. నేటి భారతదేశంలో భాగం కాని జనపదాలు?
1) అస్మక, మగధ 2) కాంభోజ, గాంధార
3) కోసల, వజ్జి 4) వత్స్య, మగధ

42. గుజరాత్తో ఉన్న జనపదం?
1) మగధ 2) వత్స్య 3) అస్మక 4) అవంతి

43. గణతంత్రాన్ని పోలి ఉన్న జనపదం?
1) వజ్జి 2) వత్స్య 3) అస్మక 4) అంగ

44. మగధ ఏ నది ఒడ్డున ఉంది?
1) కృష్ణా 2) గోదావరి 3) గంగా 4) యమున

45. ఉత్తర్ప్రదేశ్లో లేని మహాజనపదాన్ని గుర్తించండి.
1) వత్స్య 2) శూరసేన 3) అంగ 4) పాంచాల

46. సాంచీ స్తూపం ఏ మతానికి సంబంధించింది?
1) హిందువులు 2) బౌద్ధులు 3) జైనులు 4) అజీవకులు

సమాధానాలు

22–4, 23–4, 24–1, 25–2, 26–4, 27–3, 28–2, 29–1, 30–2, 31–1, 32–2, 33–2, 34–2, 35–2, 36–2, 37–1, 38–3, 39–2, 40–2, 41–2, 42–4, 43–1, 44–3, 45–3, 46–2.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**
**(Visakha Samacharam)**

# ఎంపీ సీ.ఎం రమేష్తో భేటీ అయిన వాల్తేరు డిఆర్ఎం లలిత్ భోప్రా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** శుక్రవారం విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రైల్వే సేవలపై, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై సుదీర్ఘంగా చర్చించారు.అదేవిధంగా అనకాపల్లి జిల్లాకు సంబంధించిన రైల్వే అభివృద్ధి పనులు గురించి ఆరా తీశారు.రోడ్ అండర్ బ్రిడ్జిలు మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జిలు మరియు ప్రతిపాదిత నిర్మాణలు గురించి మరియు రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి ప్రస్తావించారు.

# వేసవిలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణంనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లకు పిల్లలను పంపించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని . సహజంగానే పిల్లల్లో వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటివనరుల్లో ఈత కొట్టాలనే కోరిక ఉంటుందని, నీటివనరులకు పిల్లలను దూరంగా ఉండాలని, అవసరమైతే భద్రత ఏర్పాట్లు కలిగిన స్విమ్మింగ్ పూల్ తీసుకువెళ్లి పిల్లలు కోరిక తీర్చాలని అన్నారు.

ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంత వరకు పగటిపూట పిల్లలను బయటకు పంపవద్దని, తప్పనిసరైతే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునే దిశగా పిల్లలకు మార్గనిర్దేశం చేయాలని కృష్ణంనాయుడు తెలిపారు. వినోదంతో విజ్ఞానం పెంపొందించడానికి పిల్లల అభీష్టం మేరకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్, సంప్రదాయ నృత్యాలు, చదరంగం, స్విమ్మింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలని. పిల్లల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాలను వెలికితీసేందుకు కూడా వేసవి సెలవులు దోహదం చేస్తాయని, ఆ దిశగా తల్లిదండ్రులు దృష్టి సారించాలని కృష్ణం నాయుడు కోరారు.

# ఆంధ్ర యూనివర్సిటీ ను ముఖ్యమంత్రి గుర్తించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముఖ్యంగా ఆంధ్ర యూనివర్సిటీ 100 సంవత్సరాల వసంతోత్సవాల భాగంగా మా యూనివర్సిటీని పర్యటించి గుర్తించవలసిందిగా ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు పరిశోధకులు అధ్యాపకులు నాన్ టీచింగ్ అభ్యర్థులు అల్యూమినీ సభ్యులు కోరుతున్నారు శ్రీకాకుళం పర్యటన సందర్భంగా విశాఖపట్నంలో ట్రాన్సిట్ హాల్ట్ సందర్భంగా యూనివర్సిటీ పర్యటించి ఎంబ్లామ్ కి దండవేల్సిందిగా కోరుచున్నాం అదే రకంగా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడి నుండి ముఖ్యమంత్రిగా ఎదిగిన సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీని గుర్తించి యూనివర్సిటీకి రావాల్సిందిగా కోరుతున్నాం. రాష్ట్ర గవర్నర్ మరియు ఛాన్సర్ అబ్దుల్ నజీర్ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ పండక్కి రాకపోవటం దురదృష్టం కరం అందువలన ఏర్పాట్లు కూడా ఘనంగా లేవు.అదే రకంగా 100 వసంత్ ఉత్సవాల సందర్భంగా అతిథి ఆద్యపకులకు నెలవారి జీతం ఇవ్వవలసిందిగా కోరుచున్నాం. ప్రస్తుతం రోజుకి 150 రూపాయల వేతనంతో పనిచేస్తున్నాం . ఈ సందర్భంగా డాక్టర్ ఎం సురేష్ మీనన్, అధ్యక్షులు ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి కోరుతున్నారు.

# బాబా ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి

## విశాఖ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు విశాఖ మాజీ నగర మేయర్ దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం వారు విశాఖ తూర్పు నియోజకవర్గం లోని 11వ వార్డు బాలాజీ నగర్ లో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 17వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మాజీ మేయర్ దంపతులు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవం లో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు బాబా గుడి లోనికి సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారని, బాబా ప్రజలు ఏమి కోరుకుంటే అది నెరవేర్చే దయాగుణం గల భగవంతుడిని, బాబా ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం మూడువేల మంది భక్తులకు నగర మాజీ మేయర్ చేతుల మీదుగా అన్నా ఆరాధన చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "వరల్డ్ మలేరియా డే" పురస్కరించుకొని అవగాహన సదస్సులు, ర్యాలీలు




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా యస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు , ర్యాలీ లు లిజిల్లా మలేరియా అధికారి కె .వరహాలు దొరలి ఆదేశాలు మేరకు "ప్రపంచ మలేరియా దినోత్సవం" పురస్కరించుకొని అవగాహన సదస్సు లు, ర్యాలీ లు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ఎన్ వాసంతి తెలిపారు. అందులో భాగంగా జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.అర్.పి.నాయుడు సూచనలు తో అన్ని గ్రామాల్లో ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు పర్యవేక్షణలో, పి.హెచ్.ఎన్...ఎం.రత్న సఖి ,హెల్త్ విజిటర్ వై.సూర్యకుమారి, హెల్త్ సూపర్ వైజర్ ఎస్ ఎస్ వి ప్రకాష్. ఆధ్వర్యంలో సర్వసిద్ధి ,ఎస్.రాయవరం,వాకపాడు లో కీటక జనిత వ్యాధులయిన మలేరియా ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వలన, ఫైలేరియా,మెదడు వాపు క్యూలెక్స్ దోమ కాటు వలన,డెంగ్యూ ,చికెన్ గున్యా ఈడిస్ ఈజిప్ట్ అనే టైగర్ దోమ కాటు వలన ఈ సీజన్ లో జ్వరాలు బారిన పడతారని అవగాహన సదస్సు నిర్వహించి తదుపరి ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అలాగే ఇంట్లో నిలువ వున్న నీటి పాత్రలపై మూతలు ఉంచుకోవాలని తద్వారా కీటక జనిత వ్యాధులకు కారణమైన దోమలను లార్వా దశలోనే సులభంగా అరికట్టవచ్చునని దీని కొరకు ఫ్రై డే..డ్రై డే సందర్భంగా మనం ప్రతి శుక్రవారం , శనివారం ,అదివారం నిర్వహించే యాంటీ లార్వా ఆపరేషన్ వలన నిల్వ నీటిలో వుండే అనగా ఫ్రిజ్ వెనుక తొట్టెలో, టైర్ లు లో, రుబ్బు రోళ్లు లో , ప్లాస్టిక్ డ్రమ్ములు లో , పాడుపడిన పాత్రలు , ఎయిర్ కూలర్ లు లో, కొబ్బరి చిప్పలు లో ,సిమెంట్ గోలల్లో , డ్రింక్ సీసాలు లో , పూల కుండీలు లో లార్వాలను గుర్తించి తక్షణం వాటిని నిర్మూలించవచ్చునని తద్వారా దోమల వృద్ధి నీ లార్వా దశలోనే అరికట్టగలమని అవగాహన కల్పించారు. తదుపరి అవగాహన ర్యాలీ లో తరిమేద్దాం తరిమేద్దాం మలేరియా వ్యాధి ని తరిమేద్దాం దోమ కాటు మనకు చేటు దోమలు లేని ఇల్లు జ్వరాలు అక్కడ నిల్ నీటి నిల్వలు లున్న ఇల్లు దోమలకది పుట్టినిల్లు అనే నినాదాలు తో హెల్త్ సూపర్వైజర్ ఎస్.ఎస్.వి.ప్రకాష్ ఆధ్వర్యంలోలి హెల్త్ అసిస్టెంట్ బి.ప్రేమ్ కుమార్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వీరితో పాటు ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ ఇందల హరినాథ్ ఫార్మశిస్ట్. రీటా రత్నం ,స్టాఫ్ నర్సు వెంకట్ ,సచివాలయం హెల్త్ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో తెలుగును కొనసాగించాలి



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృతాన్ని పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం శుక్రవారంనాడు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్, డైరెక్టర్, సెక్రటరీ, శ్రీకృష్ణ ఆదిత్య, రీజనల్ జాయింట్ డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.జయప్రదాబాయిగార్లకు ఒక వినతి పత్రాన్ని ఇచ్చినట్లు హెచ్సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల మాతృభాషగా ఉన్న తెలుగును నిత్య వ్యవహారంలో ఒక భాగమని, ఇతర సబ్జెక్టుల వలె విజ్ఞానాన్ని అందించే ఒక సబ్జెక్టు అని అటువంటి తెలుగుని నిర్లక్ష్యపరిచే చర్యలు సరైనవి కాదని సంబంధిత అధికారులకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నాడు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములుతో పాటు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య త్రివేణి వంగరి, డా.భూక్య తిరుపతి ఇతర అధ్యాపకులు వెళ్లి వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

# తూ॥గో॥జిల్లా వైయస్ఆర్సిపి సెక్రటరీగా ఒంబోలు పోసిబాబు నియమకం



**రాజమండ్రి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, వివిధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు.. ఇందులో భాగంగానే తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గా తాళ్లపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ మోస్ట్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్, మరియు యువజన అధ్యక్షులు గా పార్టీకి ఎన్నో సేవలు అందించిన వంబోలు పోసిబాబుని నియమించారు. ఈ నియామకం ద్వారా పార్టీలో మరింత జోష్ పెరిగిందని పార్టీ సీనియర్ నాయకులు అభినందనలు తెలియజేశారు. నిజాలను నిర్భయంగా మాట్లాడే తత్వం, అలాగే పార్టీ పట్ల విధేయత కలిగి ఉండటం ఈ నియామకానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఈ నియామకం ద్వారా, వైఎస్ఆర్సీపీ మరింత బలపడుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన మీద ఉంచిన నమ్మకాన్ని పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లా వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకటరావు కి మరియు తాళ్లపూడి మండలం వైకాపా నాయకులు, కార్యకర్తలకు, నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జిల్లా వైఎస్ఆర్సిపి నూతన సెక్రటరీ పదవిని అందుకున్న వంబోలు పోసి బాబు తెలియజేశారు. ఏది ఏమైనా రాష్ట్ర వ్యాప్తంగా నూతన పదవులు కేటాయించినందుకు వైకాపా పార్టీలో మరింత జోష్ పెరిగిందని చెప్పుకోవచ్చు.

# విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించండి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** సూపర్ 50 విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రశంసలు ఐటిడి ఏ ఇంచార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ పాడేరు ఏప్రిల్ 24 గిరిజన విద్యార్థులు నిర్దేశించు కున్న లక్ష్యాలను సాధించాలని ఐటిడి ఏ ఇంచార్జి పి. ఓ. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. పది ఫలితాల్లో సూపర్ 50 విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని విద్యార్థులను ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. గురువారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో సూపర్ 50 విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ 50 రూప కర్త పూర్వపు పి ఓ వి. అభిషేక్ ను ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి బాటలు వేసారని అన్నారు. భవిష్యత్తులో సూపర్ 50ని కొనసాగిస్తామన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సూపర్ 50 విద్యార్థులకు ఐటిడి ఏ అండగా ఉంటుందన్నారు. కాలేజే ఆఫ్ ఎక్స్ లెన్సు ప్రవేశ పరీక్షలో ర్యాంకు సాధించిన విద్యార్థులు ఈ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. బాలికలు డిగ్రీ పూర్తి చేసి ఉన్నతంగా స్థిరపడే వరకు వివాహానికి దూరంగా ఉండాలని చెప్పారు. ఆరోగ్యం మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలన్నారు. 50 ?? విద్యార్థును, ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను పి. ఓ సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఆసోషియేషన్ తరుపున కె. గంగా భవాని, త్రినాధు ఒక్కొక్కరికి రూ.1116లు నగదు బహుమతిని అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్.రజని ,ప్రధానోపాధ్యాయులు జి.వి.వి. ప్రసాద్, టి. నాగేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు, సూపర్ 50 విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడు గోవింద్ పుట్టినరోజు వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ బోనంగి పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామ గోవిందరావు జన్మదిన కేకును కట్ చేసి రియా ఫౌండేషన్ సభ్యులు మరియు మీడియా మిత్రులు కలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పళ్ళు , రొట్టెలను పంపిణీ చేశారు. జనసేన నాయకులు పంచకర్ల మణికంఠ, రియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎం డి రాజు , బి రామ్ కుమార్, పైల ఈశ్వరరావు, రెడ్డి రాధాకృష్ణ, జె ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వ పథకాలు అందాలి

**● 20 సూత్రాల కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ● జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభలలో పాల్గొన్న చైర్మన్. ● అరకు నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల్లో పర్యటించిన దినకర్. ● తన దృష్టికి వచ్చిన సమస్యలన్నిటిని సమీక్ష సమావేశంలో చర్చించి అమలు జరిగేలా చూస్తాను.**



**పాడేరు/అరుకు, (విశాఖ సమాచారమ్):-** ఆధునిక సమాజానికి దూరంగా మారుమూల గిరిజన తండాలలో నివసించే చిట్ట చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ పథకాలు అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పైనంపాడు,అరకు వ్యాలీ మండలం కొత్త బళ్ళు కూడా పంచాయతీ పరిధిలోని సిమిలిగూడ గ్రామాల్లో జాతీయ పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా జరిగిన గ్రామసభలలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ పథక లబ్ధిదారులతో సమావేశం అయిన క్షేత్రస్థాయిలో పర్యటించి జన్మన్ పథకం ద్వారా నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు. గిరిజన విద్య మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ(ట్రెడ్స్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను సామాన్యులకు చేరువ చేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజానికి దూరంగా జీవిస్తున్న గిరిజన తండాలు, గ్రామాల్లో ప్రజలకు మౌలిక కల్పనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడిగా విన్నూత్న పథకాలను అమలు చేస్తున్నాయని, తద్వారా గిరిజనులకు మౌళిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయని, వాటిలో భాగస్వాములై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్మన్ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని కాకరపాడు, ఎగువ సో నాభ, దిగువ సోనభ, కొంగుపుట్టు, దుర్గం, పల్లి మామిడి, గ్రామాల లబ్ధిదారులు చైర్మన్ కు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రధానంగా పయనంపాడు కాకరపాడు గ్రామాల మధ్య రహదారి సరిగా లేనందువల్ల ఇటుక, ఇసుక సిమెంట్ వంటి ఇన్పుట్ తెచ్చుకోవడం చాలా కష్టంగా ఉందని, ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి తమ ప్రాంతంలో రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన చైర్మన్ రేపు పాడేరు లో జరిగే జిల్లా రివ్యూ సమావేశంలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి తక్షణం రోడ్డు వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కాకరపాడు లో ప్రధానమంత్రి జన్మాన్ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాకరపాడు గ్రామస్తులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఆయనకు గ్రామస్తులు తమ అవసరాలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు., తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తగిన తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని చైర్మన్ దినకర్ సూచించారు. సిమిలిగూడ గ్రామంలో పీఎం జన్మన్ ప్రభుత్వ మంజూరు పత్రాలను చైర్మన్ దినకర్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ తేజ పైనంపాడు సర్పంచ్ సీదిరి చెల్లెమ్మ, ఎంపీటీసీ వంతల తమన్న,వార్డు సభ్యులు కె గురుమూర్తి,మాజీ ఎంపీటీసీ సి హెచ్ బాబురావు, ట్రెడ్స్ సంస్థ ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్




**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ప్రాధాన్యతా క్రమంలో గ్రామ పంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. డి. గొందూరు గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత పంచాయతీ పథకంలో ఎంపికైన 15 గ్రామాల్లో డి. గొందూరు పంచాయతీ ఉందన్నారు. పంచాయితీ అవసరాలను గుర్తించి గ్రామ సభ లో తీర్మానం చేసి ప్రతిపాదనులు పంపిస్తే అవసరమైన మంజూరులు చేస్తామన్నారు. పంచాయతీ నిధులు, లైన్ డిపార్టుమెంటులో అందుబాటులో ఉన్న నిధులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మహిళలు పొందిన బ్యాంకు లింకేజీలు సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు చేయాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని చెప్పారు. నిరుద్యోగ యువత వ్యసనాలకు బానిస కాకుండా ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీ ఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో 15 మంది లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం రూ.2.39 లక్షల నిధులు విడుదల చేస్తోందన్నారు. లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేయాలని సూచించారు.

**మినుములూరు లో గ్రామ సభ**

జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు మినుములూరులో గ్రామసభనిర్వహించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి. ఎస్.కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. బాబు, ఈ ఓ పి ఆర్ డి రమేష్, నీతి ఆయోగ్ బృందం చైతన్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సర్పంచ్ సీదరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 7



# ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దాలి

**మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రాజెక్టులను త్వరితగతిన పట్టాలెక్కించాలి...**

**టిడ్కో ఇళ్ల మంజూరు, రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో అవకతవకలపై విచారణ జరిపించాలి**

**సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తపడాలి**

**విశాఖపట్టణం జిల్లా సమీక్ష మండల సమావేశంలో ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి**

**భాగస్వామ్యమైన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జేసీ, వీఎంఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారులు**



**విశాఖపట్టణం, విశాఖ సమాచారమ్ :** ః దేశంలో ప్రముఖమైన నగరాల్లో ఒక్కటైన విశాఖపట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, సరైన కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆర్థికంగా రోజురోజుకూ ఎదుగుతున్న విశాఖ నగర గౌరవాన్ని, ప్రతిష్టతను కాపాడుకునేలా సమష్టి కృషి చేయాలని సూచించారు. విశాఖపట్టణం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలోని చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి, జిల్లా స్థితిగతుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మాస్టర్ ప్లాన్ రోడ్లపై, ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో భాగంగా జిల్లా ఇన్ఛార్జి మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. దేశంలోనే అత్యధికంగా ఆదాయ వనరులు కలిగిన నగరం విశాఖపట్టణం అని.. అభివృద్ధికి ఇక్కడ అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని, దానికి అనుగుణంగా ముందుకు సాగుదామన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపుదామని, ప్రజలకు మంచి సేవలందిద్దామని మంత్రి పేర్కొన్నారు. పేదలందరికీ ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఆక్రమణల క్రమబద్ధీకరణ నిమిత్తం జీవో నెం.30ని తీసుకొచ్చిందని, దీని ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు మరింత వివరించాల్సి ఉందని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అదనపు తాగునీటి ట్యాంకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శానిటేషన్ కు ప్రాధాన్యత ఇచ్చి చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టే మాస్టర్ ప్లాన్ రోడ్లను, ఇతర ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలని నిర్దేశించారు. మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. సదరం స్లాట్ల విషయంలో వెసులుబాటు కల్పించాలని, ప్రజలకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో స్లాట్ ఇవ్వాలని సూచించారు. మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల నిర్వహణపై సమీక్షించిన ఆయన ప్రభుత్వ నిర్దేశాల మేరకు తుది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నగరంలో పలు చోట్ల వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదని ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా వెనువెంటనే ఆడిట్ చేయించి ఎక్కడెక్కడ అవసరమో అక్కడ వీధి దీపాలు యుద్ధప్రాతిపదికన వేయించాలని అధికారులను ఆదేశించారు.

**టిడ్కో అవకతవకలపై కమిటీతో విచారణ**

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మంజూరు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పలు అవకతవకలు జరిగాయని, జాబితాలు తారుమారు అయ్యాయని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా దీనిపై ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి సూచించారు. నిజనిర్ధారణ చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాధారణంగా సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు సహకారం అందించాలని సూచించారు. 100 గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకునే వారికి సెల్ఫ్ సర్టిఫికేషన్ విషయంలో అడ్డంకులు సృష్టించకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. జీవీఎంసీ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి మాస్టర్ ప్లాన్ అనుసరించాలని, దీనికి తగ్గట్టు కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని నిర్దేశించారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో అందజేసే పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని, అర్హులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం డీఆర్సీ సమావేశపు సారాంశాన్ని మంత్రి మీడియాకు వివరించారు.

**పలు సమస్యలను నివేదించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**

ఏపీవిశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ పరిపాలనాపరమైన అంశాల్లో అధికారులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని, కాలయాపన చేయరాదని పేర్కొన్నారు. నగరంలో ఆయా ప్రాంతాల్లోని అవసరాలకు సరిపడా సామర్థ్యం కలిగిన వీధి దీపాలు వేయాలని, దీని కోసం ముందుగా ఆడిట్ చేయాలని సూచించారు. ఇదే అంశంపై తూర్పు, ఉత్తర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా స్పందించారు. విశాఖ వ్యాలీ స్కూల్ రోడ్డులో గత కొంతకాలంగా వీధి లైట్లు వెలగటం లేదని ప్రస్తావించారు. ఏపీగాజువాక ప్రాంతంలో జీవో.45 అమల్లో మరింత వెసులుబాటు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.30లో నిర్దేశించిన గడువును 2019 నుంచి 2024 వరకు పెంచాల్సి ఉందని, అప్పుడే ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పట్టాతో పాటే కన్వేయన్స్ డీడ్ కూడా ఇవ్వాలని కోరారు. అబ్జెక్షనబుల్ ఆక్రమణల క్రమబద్ధీకరణపై కూడా తుది నిర్ణయం తీసుకోవాలని, దీనిపై ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో విలేజ్ రెవెన్యూ మ్యాప్ ను సవరించాలని, పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని సూచించారు. పెదగంట్యాడ పరిధిలో అన్నా క్యాంటీన్, డిజిటల్ లైబ్రరీ పెట్టాలనుకునే స్థలాలపై ఉన్న కేసుల విషయంలో వేగవంతమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. రాజీవ్ గృహకల్ప నివాసాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారిలో అదనపు కల్వర్టులు, గంగవరం పోర్టులో ఆర్ %ఉ% ఆర్ కింద ఉద్యోగ నియామకాలు, భూ పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై మాట్లాడారు. పాఠశాలల్లో చేపట్టే నిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ ను అనుసరించాలని అభిప్రాయపడ్డారు.

ఏపీవేపగుంట – పినగాడి రోడ్డు అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని, గత 8 నెలలుగా కాలయాపన జరుగుతోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని త్వరలోనే ఎన్.డి.బి. సాయంతో రోడ్డు పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. చినముషిడివాడ సర్వే నెం.163లో ఆక్రమణలు జరిగాయని తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ఏపీపశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఒక సెంటు స్థలాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై ప్రస్తావన తీసుకొచ్చారు. టిడ్కో ఇళ్ల విషయంలో విచారణ జరిపించాలని, అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లేదని సంబంధిత అధికారులు చెప్పటంతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. అధికారులు అలా ఎలా చెబుతారు. జాబితా లేకపోవటమేంటి. అనర్హులకు రిజిస్ట్రేషన్లు జరగడమేంటి. అలా జరిగితే విచారణ జరిపించండి అని పేర్కొన్నారు. సదరం స్లాట్ల బుకింగులో ఇబ్బందులను తొలగించాలని, ప్రజలకు సమీపంలోని ఆసుపత్రుల్లో స్లాట్ అవకాశం కల్పించాలని గణబాబు సూచించారు. కరాసలో రాత్రిపూట అల్లర మూకల ఇబ్బంది ఉందని, గంజాయి బ్యాచ్ లు ఎక్కువవయ్యాయని చర్యలు చేపట్టాలని చెప్పారు. కాకాణినగర్ వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనిపై వీఎంఆర్డీఏ కమిషనర్ స్పందిస్తూ అప్రూవల్ అయ్యిందని, త్వరలోనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఏపీ100 గజాల లోపు స్థలం కలిగిన వారు చేపట్టే ఇళ్ల నిర్మాణాలకు అధికారులు అడ్డంకులు కలిగిస్తున్నారని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ ప్రస్తావించారు. ప్రభుత్వం వెసులుబాటు కల్పించినప్పటికీ అధికారులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. అవగాహన కల్పించాల్సింది పోయి.. అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు ఏపీప్రజాప్రతినిధుల రిఫరెన్సును పరిగణలోకి తీసుకోవాలని, అధికారులు త్వరితగతిన స్పందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. అధికారుల పనితీరులో మరింత మార్పు రావాల్సి ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇనిస్టిట్యూషన్ ఫర్ డెవలప్మెంట్ స్టడీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకుందని, దానికి కావాల్సిన స్థలాన్ని మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ కాలం పని చేసే ఉపాధ్యాయులకు తప్పకుండా బదిలీలు చేయాలని, మరలా వారిని డిప్యుటేషన్ పై పాత చోట కార్యాలయాల్లో విధులు కేటాయించరాదని సూచించారు. ఏపీనేరెళ్లవలస – తాళ్లవలస రోడ్డును మార్చాలని దాని వల్ల ప్రయోజనాలు లేవని తూర్పు, దక్షిణ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశకృష్ణ యాదవ్ లు అభిప్రాయపడ్డారు. పునఃపరిశీలన చేయాలని కోరారు. ఏపీఉత్తర నియోజకవర్గ పరిధిలోని రాంజీనగర్ లో పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. మాధవధారలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. హైవే నుంచి బీచ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. వైజాగ్ నుంచి విజయవాడ విమాన సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఫిల్మ్ నగర్ బోర్డుకు కేటాయించిన స్థల మంజూరు విషయాన్ని పునః పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు.

**జీవీఎంసీ పరిధిలో జోన్ల పునర్వ్యవస్థీకరణపై కలెక్టర్ వివరణ**

పరిపాలనపరమైన సౌలభ్యం కోసం జీవీఎంసీ పరిధిలోని జోన్లను పునర్వ్యవస్థీకరణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, జిల్లా ప్రజా ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం ఉన్న జోన్లను ఆయా నియోజకవర్గాల ఏరియాకు అనుగుణంగా మారుస్తామని చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక జోన్ వచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్ అండ్ సీడ్స్ గ్రోవర్ కార్పొరేషన్ ఛైన్మర్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా ఇన్ఛార్జి రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఆర్డీవో సంగీత్ మాధుర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు నింపిన చేయూత

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. విశాఖ జిల్లాలో దివ్యాంగుల శారీరక, మానసిక దృఢత్వం కోసం రూ. 200 కోట్లతో 25 ఎకరాల్లో అత్యాధునిక పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రీజినల్ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సహకారంతో స్థలం కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ఆయన వెల్లడించారు. గత డిసెంబర్లో రెడ్డిపల్లి, నీలమ్మ వేపచెట్టు ప్రాంతం, క్వీన్ మేరీ హైస్కూల్ పరిధిలో నిర్వహించిన మూడు ప్రత్యేక శిబిరాల్లో దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన సహాయక ఉపకరణాలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఐడీబీఐ బ్యాంక్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధుల ద్వారా హైదరాబాద్లోని ALIMCO సంస్థ అందించిన అత్యుత్తమ నాణ్యత కలిగిన ఉపకరణాలను ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వివిధ రకాల దివ్యంగులకు ఈరోజు పంపిణీ చేసిన వాటిలో ముఖ్యంగా బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు (హియరింగ్ ఎయిడ్స్), సాధారణ ట్రైసైకిళ్లు, వాకింగ్ స్టిక్స్, కమోడ్తో కూడిన CP వీల్ చైర్లు, TLM కిట్లు, ఫోల్డింగ్ వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలు (ప్రొస్థెసిస్), జాయ్స్టిక్ వీల్ చైర్లు, కర్రలు (క్రచెస్), కాలిపర్స్, రోలేటర్ మరియు సుగమ్య చెరకు వంటి 380 రకాల ఉపకరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, “ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఒక్క లబ్ధిదారుని అవసరాన్ని గుర్తించి, వారికి అవసరమైన ఉపకరణాన్ని అందించడం ప్రభుత్వ నిజమైన సంకల్పానికి నిదర్శనం,” అని కొనియాడారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మరియు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దివ్యాంగులకు ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణు కుమార్ రాజు, ఐడీబీఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ కన్వాడెబ్ దాస్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏ.డి. మాధవి, పెద్ద సంఖ్యలో హాజరైన దివ్యాంగులు తదితర ప్రముఖులు

# తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ .. ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

నియంత్రణ రేఖకు పాక్ సైనికులు.. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక “ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.

# పీఎస్ఆర్ ఆంజనేయులుకు మూడు రోజుల కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

# బందిపోరాలో ఎన్కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

ఆర్మీ–పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్ను మట్టుబెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

**పహల్గాం ఉగ్రమూకకు నేరుగా హఫీజ్ సయీద్తో లింకులు..**

పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటుచేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# పిఠాపురంలో రూ100 కోట్లతో అభివృద్ధి పనులు : పవన్

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం మీద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ నెలలోనే పిఠాపురంలో ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు తాను చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. మునుముందు పిఠాపురాన్ని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అంతేకాకుండా పిఠాపురం ఒక టెంపుల్ హబ్ గా తీర్చిదిద్దుతానని తన హామీగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాగ్దానం ఇచ్చారు.

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబాయ్ చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబాయ్ పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు–గా లక్ష కోట్లు– ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు–గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు–న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు–న్నారు అని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు– వేయించుకుని మీ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్లో తిరుగుతున్నారు.. డిప్యూటీ– సీఎం విమానాలు, హెలిక్రాప్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్గా సేవలు అందించారు. జెఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు– మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు– కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు– (1994–2003) ఇస్రో ఛైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్కు అడుగులు పడ్డాయి. జేఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్కు డైరెక్టర్గా పనిచేశారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

సైతం భారత్ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు–ందని పేర్కొంది. దీంతో భారత్లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు– మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు– జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# కాశ్మీర్ నరమేధం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు– నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు. జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు– తెలిపారు.

2nd pages1.qxd 4/25/2025 11:41 PM Page 8



# క్రీడా సమాచారమ్

## రో - కో సూపర్ ఫామ్.. ఫ్యాన్స్ రీఎంట్రీ అడిగేలా..



గతేడాది టీ20 ప్రపంచ కప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్ రోహిత్ శర్మ. ఇక ఫైనల్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన ఆటగాడు విరాట్ కోహ్లి. అనూహ్యంగా వీరిద్దరూ ఆ వెంటనే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేశారు. అంతా షాక్.. ఎందుకలాంటి నిర్ణయం తీసుకున్నారనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఐపీఎల్‌లో వారి ఆటతీరు చూశాక.. కాస్త తొందరపడ్డారేమో అనిపిస్తోంది.

**విరాట్ ఇలా...**

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ రేసులోకి విరాట్ కోహ్లి) దూసుకొచ్చాడు. ప్రస్తుతం 392 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తొమ్మిది మ్యాచుల్లో 65.33 సగటుతో పరుగులు చేయడం గమనార్హం. గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో కోహ్లి 76 పరుగులు చేశాడు. మిగతా ఏడు మ్యాచుల్లో చేసినవి కేవలం 75 కావడం గమనార్హం. ఆ తర్వాత ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున రెండో టాప్ స్కోరర్. అది వన్డే ఫార్మాట్. కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకోవచ్చు. కానీ, తీవ్ర పోటీ ఉండే ఐపీఎల్‌లో తొలి బంతి నుంచే బాదుడు మొదలుపెట్టాలి. ఈ విషయంలో కోహ్లి ఒకేసారి రెండు రకాల పాత్రలను పోషించాడు. వికెట్ పడినప్పుడు లేదా సహచర బ్యాటర్ ఎటాకింగ్‌కు వెళ్లినప్పుడు తాను యాంకర్ పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైన సందర్భంలో దూకుడూ ప్రదర్శించాడు. తాజాగా రాజస్థాన్‌పైనా కీలకమైన ఇన్నింగ్స్‌తో కోహ్లి అదరగొట్టాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో కోహ్లి తన జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఛాంపియన్‌గా నిలపాలనే ఏకైక లక్ష్యంగా ఆడుతున్నట్లు కనిపిస్తోందని మాజీల అభిప్రాయం. ప్రతి మ్యాచ్‌లోనూ గెలుపు కసి అతడిలో కనిపిస్తోంది.

**రోహిత్ అలా..**

విరాట్‌తో పోలిస్తే రోహిత్ శర్మ ఆటతీరు పూర్తి భిన్నం. ఇద్దరూ ఓపెనర్లుగా వస్తున్నారు. కానీ, విరాట్ ప్రతి బంతిని స్టాండ్స్‌లోకి పంపిద్దామని భావించడు. రోహిత్ మాత్రం మొదటి బంతి నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడేస్తాడు. అది కొన్నిసార్లు జట్టుకు మంచి చేసినా.. త్వరగా పెవిలియన్‌కు చేరడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఘనతలు అందుకోలేకపోతుంటాడు. ఈసారి ఐపీఎల్‌లో కూడా రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గానే బరిలోకి దిగుతున్నాడు. ఒక మ్యాచ్‌లో బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఆరు మ్యాచుల్లో అతడు చేసిన పరుగులు 82 పరుగులు. ఇందులో ముంబయి గెలిచినవి మూడు. ఎప్పుడైతే వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేశాడో.. అక్కడ్నుంచి ముంబయి ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చింది. గత రెండు మ్యాచుల్లోనూ ఆ జట్టు విజయం సాధించింది. రోహిత్ వరుసగా 76, 70 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. తనకిష్టమైన లెగ్‌సైడ్ సిక్స్‌లను అలవోకగా కొడుతూ ఫ్యాన్స్‌ను అలరించాడు. మిగతా ఐదు మ్యాచుల్లోనూ ఇదే దూకుడుతో ఆడితే ముంబయి నాకౌట్‌కు వెళ్లడం పెద్ద కష్టమేం కాదు. అదే జరిగితే ఆరోసారి 'ఛాంపియన్'గా నిలిచి టైటిల్‌ను ఎగరేసుకుపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## అతడితో నా అనుబంధానికి పేరు పెట్టలేను: సమంత



**ఇంటర్నెట్ డెస్క్:** ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు.

"నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేను" అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. "ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటుందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయి" అని సమంత తెలిపారు.

**సమంతతో సినిమా కచ్చితంగా తీస్తాను: సుధ కొంగర**

ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు. "సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం" అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

## సారంగపాణి జాతకం.. ప్రియదర్శి.. మోహనకృష్ణ కాంబో నవ్వించిందా?




చిత్రం: సారంగపాణి జాతకంబీ నటీనటులు: ప్రియదర్శి, రూప కొడువాయూర్, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ అవసరాల, తనికెళ్ల భరణి, నరేశ్ తదితరులు సంగీతం: వివేక్ సాగర్ ఎడిటర్: మార్తాండ్ కే వెంకటేశ్ సినిమాటోగ్రఫీ: పీజీ విందా నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్ రచన, దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి విడుదల: 25-04-2025

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయా? అసలు సినిమా ఎలా ఉంది?

**కథేంటంటే..**

సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే..**

కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించిన సినిమా ఇది. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. అసలైన నవ్వుల ప్రయాణాన్ని షురూ చేయడానికి పది నిమిషాలు సమయం తీసుకున్న దర్శకుడు... ఆ తర్వాత గేర్ మార్చారు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు.

ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఆల్ఫా మేల్ సహా చాలా సంభాషణల్లోని వ్యంగ్యం నవ్వించింది. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు. వేసవిలో ఇంటిల్లిపాదీ కలిసి చూసేందుకు అనువైన సినిమా ఇది.

**ఎవరెలా చేశారంటే...**

సారంగపాణి పాత్రలో ప్రియదర్శి సందడి ఆకట్టుకుంటుంది. కామెడీ సన్నివేశాల్లో మంచి టైమింగ్‌ని ప్రదర్శించారు. కథానాయిక రూప కొడువాయూర్ ప్రాధాన్యమున్న పాత్రలో కనిపిస్తూ, అందంతోనూ నటనతోనూ ఆకట్టుకుంది. వెన్నెల కిశోర్ దాదాపు ప్రతి ఫ్రేమ్‌లోనూ కనిపిస్తారు. హీరో సమానమైన పాత్ర ఆయనది. రాంకీ పాత్రలో వైవా హర్ష ద్వితీయార్ధంలో నవ్వులు పంచుతారు. కథలోని క్రైమ్ కోణం శ్రీనివాస్ అవసరాలది. జిగేశ్వర్‌గా ఆయన నటన సినిమాకి కీలకం. వీకే నరేష్, శ్రీనివాస్ వడ్లమాని, కల్పలత. రూపలక్ష్మి తదితరులు ప్రాధాన్యమున్న పాత్రల్లో కనిపిస్తారు.

సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. వివేక్ సాగర్ స్వరపరిచిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. పి.జి.విందా కెమెరా సినిమా నాణ్యతని పెంచింది. ఎడిటింగ్‌తో పాటు ఇతర విభాగాలూ మంచి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కొత్త కథని చెప్పడం కంటే కూడా, ప్రేక్షకులకు బాగా పరిచయమున్న కథ, నేపథ్యాన్ని, పాత్రల్నే రాసుకుని వాటితో కొత్తగా నవ్వించే ప్రయత్నం చేశారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

బలాలు, హాస్యం, నటీనటులు, కుటుంబంతో చూసేలా సినిమా, బలహీనతలు.

ద్వితీయార్ధంలో కొన్ని సన్నివేశాలు,

చివరిగా: సారంగ... జాతకం దివ్యంగా.. నవ్వులు మెండుగా..!

## ఇది అమానుష చర్య: గంటా

### చంద్రమౌళికి కన్నీటి వీడ్కోలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** పర్యాటకులపై కాల్పులు జరపడం అమానుష చర్యని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పుల్లో అసువులు బాసిన జె.ఎన్. చంద్రమౌళి భౌతిక కాయానికి పాండురంగపురంలోని నివాసం వద్ద శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కుటుంబంతో సరదాగా గడపడానికి కశ్మీర్ వెళ్లిన చంద్రమౌళిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన వారు ఎక్కడ దాక్కున్నా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని చెప్పారు. అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న రోజును బ్లాక్ డే గా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చలించిపోయారని, విశాఖ వచ్చి విమానాశ్రయంలో చంద్రమౌళి భౌతిక కాయానికి నివాళులు అర్పించాన్నారు. చంద్రమౌళి కుటుంబానికి అండగా ఉండాలని తమను పంపారని పేర్కొన్నారు. మంచి వ్యక్తిత్వం గల చంద్రమౌళి మరణం బాధాకరమని, ఆయన తోడల్లుడు కుమార్ రాజా, బావమరిది డీఎస్పీ నాగేశ్వరరావు తనకు మంచి మిత్రులన్నారు. స్నేహితులు, బంధుమిత్రులతో పాటు గంటా శ్రీనివాసరావు - చంద్రమౌళికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## టెన్త్‌లో బీవీకే విద్యార్థులు ప్రభంజనం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** టెన్త్‌లో బీవీకే విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని భారతీయ విద్యా కేంద్రం చైర్మన్ ఆచార్య గొల్లపల్లి నాగేశ్వరరావు చెప్పారు. విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో బీవీకే విద్యార్థుల ప్రగతిని వివరించారు. 2024%-%25 విద్యాసంవత్సరానికి బీవీకే ఆధ్వర్యంలోని 12 పాఠశాలల నుంచి 231 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారన్నారు. వీరిలో 203 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, 111 మంది 500కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గాజువాక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల, చెందిన కొత్తపల్లి సాయి భరద్వాజ్ 600 మార్కులకు 592 మార్కులు సాధించిన భరద్వాజ్‌ను ఘనంగా సత్కరించింది. ప్రోత్సాహకంగా 5వేలు నగదు బహుమతిని విద్యార్థికి అందజేసింది. కాగా భారతీయ విద్యా కేంద్రము ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి పశ్చిమగోదావరి వరకు విస్తరించి ఉన్న 43 విద్యాసంస్థల్లో సుమారు 11వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యాసంస్థలలో రెండు డిగ్రీ కళాశాలలు, మూడు జూనియర్ కళాశాలలు, రెండు సంగీత నృత్య కళాశాలలు, 13 ఉన్నత పాఠశాలలు (12 స్టేట్ బోర్డు, 1 సీబీఎస్ఈ), ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 16 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.


మీడియా సమావేశంలో బీవీకే కార్యదర్శి వేదనభట్ల రామ సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, కార్యనిర్వహణాధికారి ఏ.వి.ఎస్. ఆచార్యులు, అకడమిక్ కోఆర్డినేటర్ బోద నారాయణ రావు, పరిపాలనాధికారి కె.ఏ.వి. కృష్ణమాచార్యులు, విజ్ఞాన భారతి ప్రధానాచార్యులు ఎమ్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి)-** అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ గొర్లి సూరిబాబు అధ్యక్షతన శుక్రవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ 73 వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 స%శీ%' లో రాష్ట్రపతి ఆమోదం పొంది తదుపరి ఏప్రిల్ 24 నుండి అమల్లులోకి వచ్చినందున అప్పటినుండి ప్రతీ ఏటా ఏప్రిల్ 24 న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలియజేశారు.




ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీలు), పరిపాలనాధికారి ఏ. శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com